


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, ఫిబ్రవరి 28, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

## కేటీఆర్.. దమ్ముంటే ఒక్క ఎంపీ సీటైనా గెలిపించి చూపించు



గ్రామాల్లో ఏ పథకమైనా వాటి ద్వారానే లబ్ధిదారుల ఎంపిక.. అమలు

చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ 'జన జాతర' సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన

కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల అమలు కోసం గ్రామాల్లో ఇంది రమ్మ కమిటీలను ఏర్పాటు చేయ బోతున్నామని.. ప్రభుత్వం ప్రక టించిన ఏ పథకానికైనా ఇకపై ఆ కమిటీల ద్వారానే అర్హులు/లబ్ధిదా రులను ఎంపిక చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. వివిధ సామాజికవర్గాలకు చెందిన ఐదు గురు సభ్యులతో ఈ కమిటీలను ఏర్పాటు చేస్తామని, వాటిద్వారానే పథకాలను అందజేయనున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో పేదబిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వడాన్ని భరించలేక కేసీఆర్, కేటీఆర్, హరీశ్, కవిత వంటివారంతా కాంగ్రెస్ పార్టీకి శాపనార్థాలు పెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం చేవెళ్లలో 'జన జాతర' పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఇందులో సీఎం రేవంత్‌తోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా: "నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాధించుకున్న తెలంగాణలో నీళ్ల ముసుగులో నిధుల దోపిడీ జరిగింది. నియామకాల ముసుగులో ఒక్క కుటుంబంలోని వారికే పదవులు వచ్చాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు రెండు నెలల్లోనే 25వేల ఉద్యోగాలు భర్తీచేశాం. ఇది చూసి ఓర్వలేని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవితారావు అంతా కలిసి కుట్ర చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి శాపనార్థాలు పెడుతున్నారు. పేదల బిడ్డలకు ఉద్యోగ నియామక పత్రాలు ఇస్తే మీ కడుపు మండిందా? నీ బిడ్డ కవితను ప్రజలు ఓడిస్తే.. ఆరు నెలల్లోనే ఎమ్మెల్సీని చేశావు. ఎంపీగా ఓడిన బంధువు వినోద్‌రావును ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ చేశావు. మా పేదోళ్లు, దళితులు, ఆదివాసీలు, మైనార్టీ బిడ్డలు పదేళ్లు తల్లిదండ్రుల కష్టార్జితంతో అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్ కోచింగ్ సెంటర్లలో చదివినా ఉద్యోగాలు రాక, పెళ్లిళ్లుగాక రోడ్లపై తిరుగుతుంటే.. చెట్లకు ఉరేసుకుని చనిపోతుంటే... ఏ ఒక్కరోజైనా ఆలోచన చేశావా కేసీఆర్? నువ్వు మనిషివా.. మానవ రూపంలో ఉన్న మృగానివా? ఏ ఒక్కరోజైనా ఆ పేదబిడ్డల గురించి ఆలోచన చేశావా? కానీ కాంగ్రెస్ వచ్చిన వెంటనే 25వేల ఉద్యోగ నియామక పత్రాలు అందజేశాం. మార్చి 2న మరో రెండు వేల గ్రూప్స్ పోస్టులు భర్తీ చేస్తాం, త్వరలోనే

(మిగతా 2వ పేజీలో)

## మహాలక్ష్మి గృహ జ్యోతి ప్రారంభం




మహాలక్ష్మి కింద రూ.500కే గ్యాస్ సిలిండర్

గృహజ్యోతి కింద 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్‌గ్యారెంటీలను నమ్మి ప్రజలు గెలిపించారు: సీఎం రేవంత్

అందుకే ఆర్థిక ఇబ్బందులున్నా పథకాల అమలు: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ : కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలను నమ్మే ప్రజలు తమకు అధికారం ఇచ్చారని.. అందుకే ఆర్థిక ఇబ్బందులున్నా చిత్తశుద్ధితో ఒక్కో పథకం అమలు చేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం తెలంగాణ సచివాలయంలో అభయహస్తం గ్యారెంటీల అమలులో భాగంగా.. 'మహాలక్ష్మి పథకం' 'గృహ జ్యోతి' పథకాలను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్ పాల్గొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన పథకం ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని.. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే రెండు హామీలను అమలు చేశామని సీఎం రేవంత్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. నూటికి నూరు శాతం అన్ని హామీలను అమలు చేస్తామని.. తెలంగాణ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని అన్నారాయన. అలాగే.. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వాళ్లకే ఈ పథకాలు వర్తిస్తాయని మరోసారి స్పష్టత ఇచ్చారు. పేదల ఇళ్లలో వెలుగులు నింపాలనే 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ఇస్తున్నామని, అలాగే మహాలక్ష్మి పథకం కింద సబ్సిడీతో రూ.500 సిలిండర్ అందిస్తున్నామని అన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని తుక్కుగుడలో సోనియా గాంధీ హామీ ఇచ్చారు. సోనియా గాంధీ హామీ మేరకు కాంగ్రెస్ కు ప్రజలు పట్టం కట్టారు. రెండు పథకాలను చేవెళ్ళలో ప్రారంభించాలి

(మిగతా 2వ పేజీలో)




2లో

### మార్చి 1న చలో మేడిగడ్డకు బీఆర్ఎస్ పిలుపు



2లో

### రేవంత్‌ను దించాలన్న ప్రయత్నమేమో: సంజయ్

## డ్రగ్ పార్టీలో డైరెక్టర్ క్రిష్

మాదాపూర్ డీసీపీ వినీత్ కుమార్ వెల్లడి



గచ్చిబౌలి: గచ్చిబౌలిలోని రాడిసన్ హొటల్‌లో శనివారం రాత్రి జరిగిన డ్రగ్ పార్టీలో ప్రముఖ సినీ దర్శకుడు క్రిష్ పాల్గొన్నట్లు మాదాపూర్ డీసీపీ వినీత్ కుమార్ తెలిపారు. అయితే కొకైన్ వాడారా? లేదా? అనేది తెలియాల్సి ఉందన్నారు. ఈ పార్టీ కోసం డ్రగ్ సరఫరా చేసిన (పెడ్లర్) సయ్యద్ అబ్బాస్ అలీ జెఫ్రీని అరెస్టు చేశామని చెప్పారు. రాడిసన్ హొటల్‌లో గజ్జల వివేకానంద్‌కు 10 సార్లు మాదకద్రవ్యాలు సప్లయ్ చేసినట్లుగా అబ్బాస్ తన వాంగ్మూలంలో పేర్కొన్నాడని వివరించారు. చాలాసార్లు డ్రగ్ పార్టీలు చేసుకున్నట్లు చెప్పాడని మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ డీసీపీ తెలిపారు.



2లో

### అప్పుడు 'నో ఎల్ఆర్ఎస్ నో బీఆర్ఎస్' అని ఇప్పుడు ఫీజు వసూలు చేయడమా?: హరీశ్

## 'రాష్ట్రంలో శత్రువులు.. ఢిల్లీలో చెట్టాపట్టాలు!



తిరువనంతపురం: ప్రధానమంత్రి నరేంద్రమోదీ కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు ఇతర రాష్ట్రాల్లో ఎప్పుడూ విడిపోని ప్రాణ స్నేహితులని కానీ కేరళ మాత్రం బద్ధశత్రువులని ఎద్దేవా చేశారు. ఆయన మంగళవారం కేరళలోని తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన బీజేపీ పార్టీ యాత్ర ముగింపు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 'కేరళలో కాంగ్రెస్ పార్టీ, లెఫ్ట్ పార్టీలు ఒకరికొకరు శత్రువులు. ఇతర రాష్ట్రాల్లో మాత్రం ప్రాణ స్నేహితులు. ఈ పార్టీలు తిరువనంతపురం భిన్నమైన భాష మాట్లాడి.. ఢిల్లీలో మాత్రం ఒకే భాష మాట్లాడుతాయి' అని ప్రధాని మోదీ మండిపడ్డారు. మరోవైపు కేరళలో కాంగ్రెస్ పార్టీ సీపీఐ(ఎం) ప్రత్యర్థులు.. అదే పశ్చిమ బెంగాల్‌లో మాత్రం మళ్లీ మిత్రపక్షాలు. ఇటువంటి వైరుధ్యాలు కలిగిఉన్న కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి పొత్తులో భాగంగా ఢిల్లీ, గుజరాత్, గోవాల్లో సీట్లు సర్దుబాటు చేసుకుందని దుయ్యబట్టారు.




- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి బెల్టు షాపుల ముసివేత కోసం చేస్తున్న నినాదం తుంగలో తొక్కుతున్న వైన్స్ యాజమాన్యం
- రోడ్డుకి దగ్గర్లో పెట్టి వాహనదారులకు ప్రజలకు ఇబ్బందిగా మారిన వైన్స్



# బెల్టు షాపులకు విచ్చలవిడిగా సరఫరా చేస్తున్న గట్టుప్పల్ శ్రీ లక్ష్మి వైన్స్





గట్టుప్పల్ వార్తమిర్రర్ ప్రతినిధి ఫిబ్రవరి 27

కొత్తగా ఏర్పాటు అయినా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టమాకంగా మద్యం బెల్టు షాపుల భూతన్ని తెలంగాణ నుండి పారాదోలాలని ఉక్కు సంకల్పంతో చేస్తున్న చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే, కానీ కొందరు వైన్స్ యజమానులు పట్టించుకోకుండా వ్యవహారిస్తున్నారు, రైతుల ఆరోగ్యం మహిళల సంసారాలు మాకెందుకు మాకు సంపాదనే లక్ష్యం అనే నినాదం తో ముందుకు వెళ్తున్నారు, చూసి చూడనట్లు వదిలేస్తున్న అబ్కారిశాఖ అధికారులు, ఇంత ప్రతిష్టమాకంగా బెల్టు షాపుల గురించి కొత్తగా ఏర్పాటు అయినా ప్రభుత్వం అందులో ఇంకా మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక ద్రుష్టి పెట్టి అధికారులకు ఆదేశాన్ని ఇచ్చిన కూడా కొంత మంది వైన్స్ యజమానులు అధికారులు తుంగలో తొక్కే ప్రయత్నమే చేస్తున్నారు, అందులో భాగంగానే గట్టుప్పల్ శ్రీ లక్ష్మి వైన్స్ విచ్చలవిడిగా బెల్టుషాపులకు సరఫరా చేస్తున్నారు, గట్టుప్పల్ మండలమే కాకుండా పక్క మండలాలకు కూడా సరఫరా చేస్తున్నారని, పక్క మండలంలో బెల్టు షాపుల్లో దొరికిన మందు ఎక్కువ శాతం గట్టుప్పల్ శ్రీ లక్ష్మి వైన్స్ నుండే సరఫరా అయిందని ఇంతకముందే నారాయణపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినా కూడా పట్టించుకోకుండా బెల్టుషాపులకు సరఫరా చేస్తున్నారు ఇప్పటికైనా గట్టుప్పల్ శ్రీ లక్ష్మి వైన్స్ పైన ప్రత్యేక ద్రుష్టి పెట్టి అధికారులు చర్యలు తీసుకొని బెల్టు షాపులకు సరఫరా కాకుండా చూడాలని లేకుంటే వైన్స్ లైసెన్స్ నీ రద్దు చేయాలనీ గ్రామంలో మహిళలు మోరపెట్టుకుంటున్నారు, అలాగే వైన్స్ రోడ్డు కి 100మీటర్లు కూడా లోపలికి లేకుండా పార్కింగ్ స్థలం లేక వైన్స్ కి వొచ్చిన వాళ్లు వాహనాలు రోడ్డు మీదికి పెడుతున్నారని, వైన్స్ రోడ్డుకి పెట్టి వాహనదారులకు ప్రజలకు ఇబ్బందిగా మారిందాని ప్రజలు ఊర్లల్లోకి వెళ్లే వాహనదారులు మోరపెట్టుకుంటున్నారు

# సరూర్‌నగర్ సమస్యల నిర్లక్ష్యం చేసిన మాజీ మంత్రి సబితమ్మ

- జూనియర్ కాలేజ్ ని అప్డేడ్ చేయాలని కోరినా పట్టించుకోలేదు
- బాబు జగ్జీవన్ రామ్ హాల్ అభివృద్ధి కోసం ఐదేళ్లుగా అనేకమార్లు విజ్ఞప్తి... అయినా నిర్లక్ష్యమే
- వీఎం హోమ్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దామంటే సుముఖత చూపని సబితమ్మ
- సరూర్ నగర్, ఆర్కే పురం డివిజన్ల పట్ల మాజీ మంత్రి నిర్లక్ష్య వైఖరితో విసిగి వేసారి కాంగ్రెస్ లో చేరిక
- తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీప్ దాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బేరా బాలకిషన్





సరూర్ నగర్, వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి, ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి బేర బాలకిషన్ (బాలన్న ) రాజీనామా చేసి, గాంధీభవన్ లో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా బేరా బాల కిషన్(బాలన్న )మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి కోసమే ముఖ్యంగా సరూర్ నగర్, ఆర్కే పురం డివిజన్ పరిధిలోని అనేక సమస్యలపై మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నిర్లక్ష్యం చేయడం వల్లనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు. కొత్తపేట చౌరస్తాలోని వేలాది మంది బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉపయోగపడే బాబు జగ్జీవన్ రామ్ భవన్ ను అభివృద్ధి చేయమని అనేకసార్లు ఐదు సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన సబితా ఇంద్రా రెడ్డి దృష్టికి తీసుకొని వచ్చిన కనీసం పట్టించుకోలేదన్నారు. సరూర్ నగర్ డివిజన్ పరిధిలో ఉన్న వివిఎం హోమ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఎడ్యుకేషన్ హబ్ గా తయారు చేయాలని కోరామన్నారు. వందలాది మందిని క్రీడాకారులను తయారు చేస్తున్న రంగారెడ్డి జిల్లా స్టేడియం సరూర్ నగర్ డివిజన్లోనే ఉందని స్టేడియం అభివృద్ధి చేయాలని కూడా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకువచ్చామన్నారు. కానీ సరూర్ నగర్ డివిజన్ మీద ఉన్నటువంటి కక్షతోనే సరూర్నగర్ డివిజన్ లో ఉన్నటువంటి అనేక ఖిల్లా మైసమ్మ దేవాలయం పట్ల కూడా పూర్తి నిర్లక్ష్యం వహించారని విమర్శించారు .. సరూర్ నగర్ పట్టణంలో జూనియర్ కాలేజీ నీ డిగ్రీ కాలేజీ అప్గ్రేడ్ గా చేయమని ఎన్నిసార్లు చెప్పినా నిర్లక్ష్యంతో సమాధానం చెప్పారన్నారు. మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలను తీసుకొని వచ్చి సరూర్ నగర్, ఆర్కేపురం డివిజన్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఎంతో చరిత్ర కలిగిన సరూర్ నగర్ పట్టణానికి కృషి చేస్తామని తాను కాంగ్రెస్ లో చేరడానికి కృషి చేసిన తీగల కృష్ణారెడ్డికి జెడ్పి చైర్మన్ తీగల అనిత రెడ్డికి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నర్సింహా రెడ్డి కి , బడంపేట మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి కి, టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాని అన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం

## మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

బాలాపూర్ , వార్త మిర్రర్ మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి అందరూ కలసి రావాలని మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి సమక్షంలో మహేశ్వరం నియోజకవర్గం ఎంబీసీ విభాగం అధ్యక్షుడు వజ్రోజు రవీంద్ర చారి, నాయకుడు నరసింహ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగ తీగల కృష్ణా రెడ్డి మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో పెద్దగా అభివృద్ధి పనులు జరగలేదని, భవిష్యత్తులో నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్, కోఆప్షన్ మెంబర్ రవి నాయక్, గడికోట అంజయ్య పాల్గొనడం జరిగింది.

## స్కోడా నుంచి ఈవీ



ముంబై, ఫిబ్రవరి 27: ఫ్రెంచ్ నకు చెందిన ఆటోమొబైల్ దిగ్గజం స్కోడా.. దేశీయ మార్కెట్లోకి ఎలక్ట్రిక్ కారును విడుదల చేయ డానికి సిద్ధమైంది. 2027లోనే భారత మార్కెట్లోకి ఈవీని విడుదల చేయాలనుకుంటున్నట్లు మంగళవారం ప్రకటించింది. తన ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఎన్యాక్‌ను ఈ ఏడాది భారత్‌లో పరిశీలించనున్నది. ఈ–మొబిలిటీపై ప్రత్యేక దృష్టి సారించినట్లు, వచ్చే మూడేండ్లకాలంలో ఆరు మాడళ్లను మార్కెట్లోకి విడుదల చేయాలనుకుంటున్నట్లు స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పెట్రా జనెబా తెలిపారు. ఈవీని భారత్‌లో ఉన్న ప్లాంట్లో నే అసెంబ్లింగ్ చేయనున్నట్లు, 2027 నాటికి ఈ మాడల్‌ను తీర్చిదిద్ది విడుదల చేయాలనుకుంటున్నట్లు చెప్పారు.



## యువజన కాంగ్రెస్ నాయకుడు మాదిగ జాతి బిడ్డ ఇంజ నరేష్ పై దాడి చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### "మాదిగ లపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం"

### "ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ"

### "ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 27 :యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో నియోజకవర్గ కాంగ్రెస్ యువజన నాయకుడు, మాదిగ జాతీ బిడ్డ ఇంజ నరేష్(ఎంఈఎఫ్ రాజపేట మండల కన్వీనర్ ఇంజ మహేష్ మాదిగ తమ్ముడు)పై ఇతర సామాజిక వర్గానికి చెందిన వారు రాజకీయంగా ఎదుగుతున్న అంశంపై ఓర్వలేక అక్కసుతో చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ దాడికి గురైన ఇంజ నరేష్ ఇంటి వద్ద దండోరా బృందం పరామర్శించడం జరిగింది. రాజపేట మండల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది.దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టం క్రింద కఠిన చర్యలు తీసుకోవాలని లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మహాజన నేత మంద కృష్ణ మాదిగ అన్న పిలుపు మేరకు ఆందోళన చెపడుతామని, దళితులపై దాడి చేస్తే దండోరా చూస్తూ ఊరుకోదని దళితుల చిన్న చూపు చుసే వ్యక్తుల గుండెల్లో గుబులు రేపుతామని ఏ పార్టీలో ఉన్న జాతీ పరంగా ఐక్యంగా సాగుతామని మాదిగ జాతీ బిడ్డలకు ఏ చిన్న ఆపద వచ్చిన దండోరా నిత్యం తోడు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా నాయకుడు దండోరా మండల ఇంచార్జీ ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా నాయకులు భూడిద జానీ మాదిగ,ఎంఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ,ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు రామగళ్ల శ్రీనివాస్ మాదిగ,పెద్దోళ్ల ప్రభాకర్ మాదిగ,కోయ బాలరాజు మాదిగ,ఎంఈఎఫ్ మండల కన్వీనర్ ఇంజ మహేష్ మాదిగ తదితరులు ఉన్నారు.



## మోత్కూర్ మండలంలోని ప్రధాన రహదారి అయినటువంటి బిక్కేరు బిడ్జి నీ డబల్ రోడ్డుగా నిర్మించాలని వినతి

వార్త మిర్రర్ మోత్కూర్ ఫిబ్రవరి 27

మోత్కూరు బిక్కేరు బిడ్జిని రెండు వరుసల (డబుల్) రోడ్డు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం నాడు ఈ మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏ. ఓ.జగన్ గారికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దాదాపు 4 దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ బిక్కేరు బిడ్జి సింగిల్ గా ఉండటం వల్ల తరుచుగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుక లారీలు ఎక్కువగా ఈ బిడ్జి గుండా హైదరాబాద్ వెళ్లడంతో బిడ్జి నాణ్యత లోపించి గుంతమయంగా తయారైందన్నారు.నల్లగొండ నుంచి వరంగల్ వెళ్లాలంటే ఈ బిడ్జి గుండా వెళ్తే తక్కువ కి.మీ.ప్రయాణం తో వెళ్లే అవకాశం ఉందన్నారు..అదే విధంగా గుండాల, ఆలేరు, జనగామ దేవరుప్పుల, కొడకండ్ల , పాలకుర్తి ప్రాంతాల ప్రజలకు ఈ బిడ్జినే ప్రధాన రహదారి అని చెప్పారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా ఈ సింగిల్ గా ఉన్న బిడ్జిని రెండు వరుసలు( డబుల్) రోడ్డును చేయాలని ఏ. ఓ. జగన్ గారిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిస్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల హామీలు అమలు చేయలేక నేడు రేపు వాయిదాలతో ప్రభుత్వం కాలయాపన చేస్తుంది

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధికాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయలేక 50 రోజుల్లో ఐదు సార్లు మాట మార్చిన సీఎం రేవంత్ రెడ్డి.ఎన్నికల ప్రచారంలో డిసెంబర్ 9 రైతుబంధు వేస్తామన్నారు, జనవరి 6 రైతుబంధు వేస్తామన్నారు ,ఫిబ్రవరి నిలాఖరి వరకు రైతుబంధు వేస్తామన్నారు, నెల వాయిదాలు వేస్తూ కాలయాపన చేయడమే తప్ప రైతుబంధు మాత్రం రైతులకు అందడం లేదని.అన్నారు రైతుబంధు ఎన్ని ఎకరాలకు ఇస్తారో వారికే తెలియదని. మహాలక్ష్మి లో భాగంగా 500 కే గ్యాస్ సిలిండర్. గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు వాడేవారికి ఉచిత కరెంటు పథకాలను. తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద ప్రజలకు ఇవ్వాలి గాని పేద ప్రజలను వడబోస్తామని కాలయాపన చేస్తూ ప్రకటనలే తప్ప కాంగ్రెస్ 6 గ్యారంటీలు పేద ప్రజలకు అందుతాయా లేదా.! అనేది అనుమానంగా ఉందని అన్నారు ర్యాకల శ్రీనివాస్ .కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్న ఆరు గ్యారంటీల అమలు మాత్రం కాలయాపన లాగే! ఉందని అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భువనగిరి నుంచి పోటీ



యాదాద్రి వార్తా మిర్రర్ ప్రతినిధికాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ రాష్ట్రం నుంచి లోక్ సభ కు పోటీ చేయనున్నట్లు సమాచారం వెలుబడుతున్నాయి. ఖమ్మం లేదా భువనగిరి నుంచి బరిలో దిగుతారని తెలుస్తుంది ఆయన పోటీ చేస్తే ఎన్నికల్లో మరింత ప్రభావం ఉంటుందని కాంగ్రెస్ నేతల అంచనా ఈ విషయంపై ఏఐసిసి చీఫ్ ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారని.దీంతో రాహుల్ అంగీకరిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి గత ఎన్నికల్లో ఆయన ఆమెథ్ నుంచి ఓడిపోగా వయనాడ్ లో ఎం.పీ గా గెలిచిన విషయం అందరికీ తెలిసింది. అగ్రనేత రాహుల్ గాంధీ భువనగిరి ఎంపిక పోటీ చేయాలని నాయకులు కార్యకర్తలు కూడా అగ్రనేతను ఆహ్వానిస్తున్నారు.



## కాంగ్రెస్ లో చేరిన మోతే పిచ్చిరెడ్డి పూలమ్మ దంపతులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 27 :

రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ఆల్డా చైర్మన్ మాజీ మదర్ డైరీ డైరెక్టర్ మోతే పిచ్చిరెడ్డి పూలమ్మ దంపతులు మరియు టి రేపాక బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ గడ్డమీది ఆదినారాయణ గౌడ్, కూరేళ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి వెంకట్ రెడ్డి గారు.ఈ సందర్భంగా పార్టీల చేరిన మోతే పిచ్చిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ నిరంకుశ పాలనకు నియంత విధానానికి వ్యతిరేకిస్తూ స్థానిక మాజీ శాసనసభ్యులు సునీత మహేందర్ రెడ్డి దంపతులు చేత ఎన్నోసార్లు అవమానానికి గురై నియంతృత్వ పోకడలు సహించలేక పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం అమలు చేస్తున్న 6 గ్యారంటీల అమలు విధానాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. మాలాగా అవమానాలకు గురైన బిఆర్ఎస్ పార్టీ నాయకులందరూ ప్రజాసేవ కొరకు కాంగ్రెస్ పార్టీలో చేరవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఆండెం సంజీవరెడ్డి, మండల పార్టీ యాస లక్ష్మారెడ్డి, ఎంపిపి తండా మంగమ్మ శ్రీశైలం గౌడ్, జెడ్పీటీసీ నరేందర్ గుప్తా, వైస్ ఎంపీపీ పద్మ పాపయ్య, కాంగ్రెస్ నాయకులు మోతే నవీన్ రెడ్డి, ముద్దసాని సిద్ధులు,కందడి అన్నంత రెడ్డి,జన్నాయికోడె నగేష్, ఎర్ర విటల్ రెడ్డి, పోతాగాని మల్లేశం, భాష బోయిన సత్యనారాయణ, ఎండి మౌలానా, బొంత అంజయ్య, ఎలగందుల శ్రీనివాస్, బండ సాయి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన లోడి రాజు గౌడ్



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 27 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందినటువంటి కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు లోడి రాజు గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడు. 6 గ్యారంటీల్లో భాగంగా 2 గ్యారంటీలో 500 కు గ్యాస్ సిలిండర్ మరియు 200 యూనిట్ల ఉచిత కరెంటుని అమలు చేసినటువంటి సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ పథకాలతో పేద మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుంది. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలతో రాష్ట్ర ప్రజలకి ఆర్థిక భారం తగ్గే విధంగా అడుగులు వేస్తూ అభివృద్ధిలో దూసుకుపోతాం అని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అన్నారు.




## పెన్షన్ పెంపు హామీని వెంటనే నెరవేర్చాలి

### వికలాంగులకు విద్యా,ఉపాధి అవకాశాలు కల్పించాలి

### ఆత్మగౌరవం హక్కుల సాధన కోసంఉద్యమించాలి

### ఎన్.పి.ఆర్.డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 27 ఎన్ పి ఆర్ డి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ వలిగొండ మండలం టౌన్ హెడ్ కోటర్ లో మార్కెట్ చర్చి కాలనీ నమిలి కాల్వ గ్రామాలలో జండా ఆవిష్కరణ జరిగింది.వికలాంగుల హక్కులజాతీయ,వేదిక ఎన్ పి ఆర్ డి15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా,ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగుల పెన్షన్ 6000 ఇస్తామని పొందుపరచడం జరిగింది.ఈ హామీను వెంటనే నెరవేర్చాలి అదేవిధంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని ఉచితంగా విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంజరిగింది.అదేవిధంగా వికలాంగులకు ఉచిత విద్య వైద్యం అందించాలని 2016 ఆర్పిడి చట్టం ప్రకారం తీవ్రవైతల్యంతో బాధపడుతున్న వికలాంగుల సహాయకులకు 20వేల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందించాలని వారు గుర్తు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వలిగొండ మండల అధ్యక్షులు ఎర్ర బజార్ జిల్లా నాయకురాలు బర్ల పార్వతి జిల్లా నాయకులు బలుగూరి అంజయ్య దక్షిరాలు మార్కెట్ చర్చి కాలనీ అధ్యక్షురాలు ఎదురుగట్ల కొమరమ్మ కార్యదర్శి ఎదురుగట్ల రవి ఏ అంజమ్మ ఏ ఈశ్వరమ్మ అంజయ్య ఎదురుగట్ల శ్రావణి నెమలి కాల్వ గ్రామ అధ్యక్షులు నిలిగొండ శివ గ్రామ కార్యదర్శి పిట్టల మహేందర్ పిట్టల సమ్మయ్య వంగా కుమార్ ఒంగోలు అంజయ్య సుంకర్ సత్తయ్య గడ్డం రఘు వంగాల సాయమ్మ బంగ్లా బుచ్చమ్మ ముర్రి ఎల్లమ్మ గడ్డం సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాల్లో పల్లె వెలుగు సర్వీసులు పెంచాలి

### ఎంపీటీసీ గోవిందుల లావణ్య జలపతి వినతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 27జగిత్యాల డిపో నుండి ఒకప్పుడు గొల్లపెల్లి మండలంలోని వివిధ గ్రామాల మీదుగా ధర్మారం వరకు పల్లె వెలుగు సర్వేసులు నడిచేవని ఇప్పుడు అవి రావడం లేదని దీని వల్ల గ్రామాల్లోని నిరుపేద ప్రజలు మహిళలు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని లక్ష్మీపూర్ ఎంపీటీసీ గోవిందుల లావణ్య జలపతి డిపో మేనేజర్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లె వెలుగు బస్సులు రాక పోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలు, విద్యార్థులు ఉపయోగించుకో లేకపోతున్నారని కావున జగిత్యాల డిపో మేనేజర్ స్పందించి గొల్లపెల్లి మండలంలోని వివిధ గ్రామాలు తీర్మలాపూర్ నుండి రంగాధమునిపల్లి, లక్ష్మీపురం, ధమ్మన్నపేట, ఆత్మకూరు, గొల్లపల్లి మీదుగా ధర్మారం వరకు రోజుకు 04 ట్రీప్పులు పల్లె వెలుగు సర్వీసులను జగిత్యాల డిపో నుండి నడపాలని అందులో 02 ట్రిప్పులు విద్యార్థుల కళాశాల సమయంలో పాఠశాలల సమయంలో నడిపితే విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని డిపో మేనేజర్ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవలని అన్నారు.



## బెజ్జంకి మండల కేంద్రంలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం చేసిన బెజ్జంకి మండల కాంగ్రెస్ నాయకులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహంకాళి ప్రవీణ్ అధ్వర్యంలో మంగళవారం రోజున బెజ్జంకి మండల కేంద్రంలో బీజేపీ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ దిష్టి బొమ్మ దహనం చేశారు.నిన్నటి రోజున రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా మంగళవారం రోజున బెజ్జంకీ మండలకేంద్రంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహంకాళి ప్రవీణ్ అధ్వర్యంలో ఎంపీ బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కర్రవుల శంకర్,బెజ్జంకి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రొడ్డ మల్లేశం,బీసీ సెల్ అధ్యక్షులు గుడెల్లి శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మచ్చ కుమార్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అభరగొండ రాజు రంజిత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోనాగం రాజేశం,శానగొండ శరత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మూఢ నమ్మకాలను విడుతూ సమాజ అభివృద్దికి ప్రతి ఒక్కరు కృషిచేయాలి

### మూఢనమ్మకాల గురించి విద్యార్థులకు అవగహన కల్పిస్తున్నా ఎస్.ఎస్.ఎఫ్ జాతీయ కమిటీ సభ్యులు ఉప్పులేటి నరేష్

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 సిద్దిపేట పోలీస్ కమీషనర్ అనురాధ ఆదేశాల మేరకు బెజ్జంకి పోలీస్ శాఖ ఆధ్వర్యంలోమండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయం నందు వ్యక్తిత్వ వికాసం- మూఢనమ్మకాల నిర్మూలన సామాజిక రుగ్మతలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈకార్యక్రమానికి నరేష్ హాజరై వారు మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇప్పటికీ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలు నమ్మడం దురదృష్టకరమని,విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలు వీడుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని,దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా మోసం చేస్తున్నారని అన్నారు.దయ్యాలు భూతాలు మంత్రాలు బూటకమని సైన్స్ ను సైనికుడిలా విద్యార్థులు ముందుకు నడవాలని. విద్యార్థి దశలోని ఉన్నత చదువులతో మీతల్లిదండ్రుల లక్ష్యాలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ మ్యాజిక్ షో నిర్వహించిన నరేష్ ఇనుప కత్తిని కడుపులో గుచ్చుకోవడం,విద్యార్థి చేతి పై కిరోసిన్ తో కాల్చడం,నోట్లో మంటలు లేపడం,గాలిలో విభూది సృష్టించడం,పేపర్లు కాల్చి చాక్లెట్లు చేయడం, విద్యార్థి వాచిని మాయం చేసి రింగు తీసి ఇవ్వడం,లాంటి అనేక ప్రదర్శనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్ రావు,ప్రిన్సిపల్ శ్వేత, హెడ్ కానిస్టేబుల్ కనకయ్య, కానిస్టేబుల్స్ శ్రీనివాస్,నవీన్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

### ఎస్ ఐ జి.అజయ్ కుమార్




నడిగూడెం,ఫిబ్రవరి,27(వార్త మిర్రర్) నేటి నుండి జరిగే ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్ ఐ జి. అజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల తాసిల్దార్ ఆదేశాల మేరకు తేదీ 28.02.2024 నుండి 19.03.2024 వరకు ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయబడుతుందని అన్ని జిరాక్స్ షాపులు ఇంటర్నెట్ సెంటర్లను పరీక్షా సమయం వరకు మూసివేయాలని తెలిపారు.



## గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని గ్రేటర్ కమిషనర్ కు వినతి కార్పొరేటర్: మేకల సునీత యాదవ్

వార్త మిర్రర్, మల్కాజ్‌గిరి: గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కావలసిన నిధులు మంజూరు చేయాలని బి ఆర్ ఎస్ గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మంగళవారం గ్రేటర్ కమిషనర్ రోనాల్డ్ రోస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కొన్ని ప్రాంతాలలో సిసి రోడ్లు, డ్రైనేజీ ఇతర సదుపాయాల లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జిహెచ్ఎంసి కమిషనర్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ కు నిధులు మంజూరు చేయాలని ఫోన్ ద్వారా ఆదేశించినట్లు కార్పొరేటర్ సునీత యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.



## బిజెపి జిల్లా కార్యదర్శి యాదిరెడ్డికి ఘన సన్మానం

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 27 భారతీయ జనతా పార్టీ భువనగిరి జిల్లా కార్యదర్శిగా ఇటీవల నియామకమైన కొప్పుల యాదిరెడ్డికి వలిగొండ మండల శాఖ అధ్యక్షులు నాగెల్లి సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి,రాష్ట్ర నాయకులు దంతూరి సత్తయ్య,యువ మోర్చ మండల అధ్యక్షులు రేగూరి అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలనలో మరో రెండు గ్యారెంటీలు అమలు పట్ల హర్షం

### వేపూరి తిరుపతమ్మ సుధీర్

### మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

నడిగూడెం, ఫిబ్రవరి,27(వార్త మిర్రర్) తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మరో రెండు గ్యారెంటీలను అమలు చేయటం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శివేపూరి తిరుపతమ్మ సుధీర్ హర్షం వ్యక్తం చేశారు.ప్రభుత్వ రెండు గ్యారెంటీలను అమలు చేయటం పట్ల మంగళవారం మండల కేంద్రంలో మహిళలతో కలిసి సంబరాలు జరుపుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియాగాంధీ సివిల్ సప్లై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికు పాలాభిషేకం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కార్యదర్శి వేపూరి సుధీర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో 200 యూనిట్ల ఉచిత కరెంటు,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలను రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో అమలు చేయటంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారెంటీలలో నాలుగు గ్యారెంటీలను అమలు చేసి మాట నిలబెట్టుకున్న ప్రభుత్వమని అన్నారు.మిగిలిన రెండు గ్యారెంటీలను కూడా త్వరలో అమలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ సారథ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వంమని తెలిపారు.బాధ్యతలు చేపట్టిన రెండు నెలల్లోనే కోదాడలో వంద పడకల ఆసుపత్రి కి నూతన భవన నిర్మాణం,ఉత్తమ్ పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు నిధుల కేటాయింపు,నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వారి నాయకత్వంలో కోదాడ నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు వేపూరి తిరుప తమ్మ,మల్లమ్మ, మంగమ్మ,మాజీ వార్డ్ నెంబర్ చిట్టెమ్మ,చిలకమ్మ, కుమారి, భద్రమ్మ ,బుచ్చ మ్మ, తిరుపమ్మ, అంతమ్మ, సంధ్య, మురళి, లతా, స్వాతి,త్రివేణి, భూషమ్మ, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.



## అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 27 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తిగ్రామంలోఅనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను గ్రామస్తులు పట్టుకొని పోలీసువారికి అప్పగించగా వారిని విచారించగా వారి పేర్లు ఇప్ప సత్యాలు తండ్రి పేరు నారాయణ, వయసు 42 కులం బుడగ జంగాల మరియు అతని భార్య ఇప్ప మంగమ్మ వయసు 40 సంవత్సరాలు.వీరి నివాసం బుడగ జంగాల పేట జుపాడుబంగ్లా కర్నూలు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అని తెలుపుతూ వీరు మదర్ ల్యాండ్ వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ సొసైటీ పేరుతొ ఉన్న ఓల్డ్ ఏజ్ హెూమ్ ఫర్ ఆర్ఫన్స్ అనే సంస్థ కోసం అన్ని ఊర్లు తిరుగుకుంటూ విరాళాలు సేకరిస్తామని తెలియజేస్తున్నారు. వీరు అనుమా నస్పదంగా ,గ్రామంలో తిరుగుతున్నం దున గ్రామస్తులు పట్టుకొని పోలీసువారికి అప్పగించారు.ఇట్టి వ్యక్తులుబ్ర తుకుతెరువు కోసం ఆర్గనైజేషన్ పేరు చెప్పి అడుక్కునే వ్యక్తులు మాత్రమే కానీ పిల్లలని ఎత్తుకుపోయే వ్యక్తులు కారు.వీరిని సత్ప్రవర్తన కోసం వలిగొండ మండల తహసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేశామని ఎస్ఐ డి మహేందర్ లాల్ తెలిపారు.



## మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 27

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన తుమ్మల కంశమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది.వారి కుటుంబ సభ్యులకు తుమ్మల నరసయ్య సేవా సమితి ఆధ్వర్యములో10,000/వేల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన



పాలేరు : ఫిబ్రవరి 27,ట వార్త మిర్రర్ ,ఊతెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజక వర్గంలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం పది గంటలకు తిరుమలాయపాలెంలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఆ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. పదకొండు గంటలకు కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడంతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తానని పేర్కొన్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరిలో మినీ క్రీడా మైదానానికి శంకుస్థాపన చేసి మండలంలోని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. అలాగే సాయంత్రం ఐదు గంటలకు 59వ డివిజన్ దానవాయిగూడెంలో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.




## భూగర్భ జలాల కొరతతో నష్టపోతున్న రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### ఎండి.జహంగీర్ సి పిఎం జిల్లా కార్యదర్శి

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 27భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు.మంగళవారం రోజున మండల కేంద్రంలోని సిపిఎం మండలకార్యాలయంలో మద్దెల రాజయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో జహంగీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇటీవల కాలంలో బునాది గాని కాలవ లో నీరు లేకపోవడం వల్ల దానిపై ఆధారపడ్డ సుమారు 10 గ్రామాల్లో వరి పంటను సాగు చేస్తున్న రైతులు నీరు లేక భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోయి నష్టపోతున్న రైతులందరిని ఆదుకోవాలని మరొకవైపున నీరు సక్రమంగా లేకపోవడంతో మోటార్లు కాలిపోతున్నాయని ప్రభుత్వం వెంటనే పంట నష్టపోయిన రైతులందరినీ గుర్తించి ఎకరానికి 20 వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ డిమాండ్ చేశారు బీబీనగర్ మక్తఅనంతారం గ్రామం వద్ద మూసి నీటిని బునాది గాని కాలువలోకి మళ్లించి పొట్ట దశలో ఉన్న పంటలను కాపాడాలని కరెంటు కోతలు లేకుండా 9 గంటల కరెంటును ఇవ్వాలని డిమాండ్ చేశారు ఫిబ్రవరిలోనే నీటి ఎద్దడి ఈరకంగా ఉందిని మార్చి ఏప్రిల్ లో మరింత ఎక్కువవుతుందని ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని రైతాంగానికి సాగునీటితో పాటు ప్రజలకు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశాన్ని దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు అమ్మకానికి పెడుతున్న మోడీ బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలనిపిలుపునిచ్చారు.ఈసమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శివర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, తుర్కపల్లి సురేందర్, కల్కూరి రామచంద్రర్, గణపతిరెడ్డి,మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య,మొగిలిపాక గోపాల్,గాజుల ఆంజనేయులు,వాకిటి వెంకటరెడ్డి,కందడి సత్తిరెడ్డి ఏలే కృష్ణ,కల్కూరి ముత్యాలు,కర్ణకంటి యాదయ్య,బుగ్గ చంద్రమౌళి,దుబ్బ లింగం,కవిడే సురేష్,భీమనబోయిన జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో

### ఆర్ఎంపి,పిఎంపి అసోసియేషన్ పట్టణాధ్యక్షుడు కట్ల శ్రీనివాస్

మందమర్రి ఫిబ్రవరి 27: వార్త మిర్రర్ ప్రతినిధి

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారికి సేవలు అందిస్తున్నామని, ఇక ముందు సైతం అందిస్తామని ఆర్ఎంపి,పిఎంపి అసోసియేషన్ పట్టణాధ్యక్షుడు కట్ల శ్రీనివాస్ తెలిపారు.మంగళవారం పట్టణంలోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అసోసియేషన్ పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకున్నారు. అసోసియేషన్ పట్టణ నూతన అధ్యక్షునిగా కట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గాజుల శంకర్, కోశాధికారిగా ఏ లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మంద తిరుమల్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా చింతల పోశం, జనార్ధన్, సాంబమూర్తి, ప్రచార కార్యదర్శులుగా నాగిరెడ్డి, వెంకటేష్, మతిన్ ఖాన్, సంయుక్త కార్యదర్శులు గా కొక్కుల రమేష్, గోన సత్యం, చక్రపాణి, కార్యదర్శులుగా ఆర్ రాజేశం, ఆంజనేయులు, పుల్లా రమేష్, రాజు, శ్రీనివాస్, తిరుపతి లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## డిప్యూటీ మేయర్ ను కలిసిన మాణికేశ్వరీనగర్ బస్తీ కాంగ్రెస్ నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 27 ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి దంపతులను మాణికేశ్వరీనగర్ బస్తీ కాంగ్రెస్ నాయకులు మంగళవారం తార్నాకలోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, ఆమె భర్త శోభన్ రెడ్డి లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం, విస్వాసంతో ఉన్న ప్రజలకు నాయకులకు ఎల్లప్పుడు అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమలో మాజీ వార్డు మెంబర్,కాంగ్రెస్ నాయకులు లాజరస్, కాంగ్రెస్ నాయకులు ఎ.శ్రీనివాస్, నరసింహ్మా, ఎ. లింగయ్య, వెంకట్, వి.రవి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



## ఔదార్యం చాటిన ఆర్కేపి ఓ సిపి ఉద్యోగులు సుధాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

మందమర్రి ఫిబ్రవరి 27: వార్త మిర్రర్ ప్రతినిధి అనారోగ్యంతో బాధపడుతూ, ఉన్న ఇల్లు కూలిపోయి, నిలువ నీడ లేకుండా బాధపడుతున్న గుజ్జ సుధాకర్ కుటుంబానికి సింగరేణి ఏరియాలోని ఆర్కెపి ఓసిపి ఉద్యోగులు అండగా నిలిచి, ఔదార్యం చాటారు.రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కె 4 గడ్డ ప్రాంతంలో నివసించే గుజ్జ సుధాకర్ గత ఆరు సంవత్సరాలుగా పక్షవాతంతో బాధప డుతుండగా, వారు నివసించే ఇల్లు సైతం ఇటీవల కూలిపోయింది. విషయం తెలుసుకున్న ఓసిపి అధికారులు, ఉద్యోగులు మానవతా దృక్పథంతో బుధవారం సుధాకర్ సతీమణి గుజ్జ మధునక్క 18 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఓసిపి ప్రాజెక్ట్ అధికారి ఎం గోవిందరావు, మేనేజర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్ పి మహీంధర్, ఏఐటీయూసీ రామ కృష్ణాపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఏ ఆంజనేయులు, ఓసిపి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి



దేవరకొండ ఫిబ్రవరి 27 వార్త మిర్రర్ :తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఏడు వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని విద్యార్థుల రాజకీయ పార్టీ నల్లగొండ జిల్లా ఇన్చార్జి నూనె సురేష్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల రాజకీయ పార్టీ నల్లగొండ జిల్లా ఇన్చార్జి నూనె సురేష్ మాట్లాడుతూ..స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల్లకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థులు పెండింగ్ ఫీజులు చెల్లిస్తానే సర్టిఫికేట్లు ఇస్తామని కాలేజీ యాజమాన్యం అంటున్నారని, పరీక్షలు సమయంలో విద్యార్థులకు హాల్ టికెట్ లు ఇవ్వని కాలేజీ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని వారు అన్నారు.



## పోలియోపై విజయానికి సహకరించాలి

మందమర్రి ఫిబ్రవరి 27: వార్త మిర్రర్ ప్రతినిధి ప్రపంచంలోని కొన్ని దేశాలు నేటికీ పోలియోతో బాధపడుతున్నాయని, దేశంలో పోలియో మరల విజృంభించే అవకాశం ఉందని,దేశాన్ని పోలియో రహిత దేశంగా మార్చేందుకు పోలియోపై విజయం సాధించడంలో ప్రతి ఒక్కరు దేశానికి శఃకరించాలని ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ రమేష్, డాక్టర్ మానస లు కోరారు.పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మండల స్థాయి పల్స్ పోలియో టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, ఎంపిఓ బి బీరయ్య, పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, క్యాతనపల్లి పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ మురళి కృష్ణ, ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ రమేష్, డాక్టర్ మానస లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పిల్లలకు రక్షణ కల్పించడంలో ఎలాంటి తప్పులు చేయవద్దని,పోలియో మోతాదును ప్రతిసారి ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మార్చి 3 పల్స్ పోలియో దినోత్సవ నిర్వహించడం జరుగుతుందని, మార్చి 3 నుండి 5 వరకు నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో 0-5 సంవత్సరాల లోపు కు 5997 మంది పిల్లలు ఉన్నారని, అందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు.మార్చి 3న పట్టణంలో ఏర్పాటు చేసిన 36 బూత్ లు,3 ట్రాన్సిట్ పాయింట్లు(బస్టాండ్, రైల్వే స్టేషన్లో),అదేవిధంగా మొబైల్ టీంల ద్వారా ఇటుక బట్టీలోని పిల్లలకు, గృహ నిర్మాణ కార్మికులు పోలియో చుక్కలు వేస్తామని,మిగిలిన రెండు, మూడు రోజులలో ఇంటింటికి వైద్య సిబ్బంది వెళ్లి,మొదటి రోజు పోలియో చుక్కలు వేసుకోకుండా మిగిలిపోయిన పిల్లలకు వేస్తారని తెలిపారు. 0-5 సంవత్సరాల లోపు పిల్లల తల్లిదండ్రులందరూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిహెచ్ఓ గంగాధర్, సిఓ సురేఖ, ఏఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు,మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.




## ప్రజలు ఆరు గ్యారంటీల మాయలో పడి మోసపోవద్దు

### తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ

### వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్: కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ లోని వేద ఫంక్షన్ హాల్లో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న ప్రజలు కాంగ్రెస్ పార్టీ చెప్పిన దొంగ మాటలను నమ్మలేదని, జిహెచ్ఎంసి పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు రాకుండా ప్రజలు తెలివిగా ఆలోచించారని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజవర్గం ప్రాంత ప్రజలు ఆరు గ్యారంటీల మాయలో పడి మోసపోవదని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు కేసీఆర్ గుర్తు చేస్తున్నారని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, కాలే యాదయ్య, అరికెపుడి గాంధీ, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేష్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, క్యామ మల్లేష్, డి సి సి బి అధ్యక్షులు కొత్త కురుమ సత్తయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యారం బోర్డ్ చెస్ డివిజన్ స్థాయి టోర్నమెంట్

దేవరకొండ ఫిబ్రవరి 27 వార్త మిర్రర్ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో మంగళవారం నాడు అధ్యక్షుడుఎన్.వి. టి, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ ప్రవీణ్ సింగ్, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్ సభ్యులతో కలిసి క్యారం బోర్డ్ చెస్ డివిజన్ స్థాయి టోర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం ఈ టోర్నమెంట్ లో క్యారం బోర్డ్ టీమ్స్ బాయ్స్ 30,టీమ్స్ గర్ల్స్ 10 టీమ్స్, చెస్ లో బాయ్స్ 52 మంది గర్ల్స్ 26 మంది పాల్గొన్నారు. అనంతరం టోర్నమెంట్ ముగిసిన తర్వాత బహుమతి ప్రధానోత్సవం అధ్యక్షుడు ఎన్.వి. టి, ప్రవీణ్ సింగ్ సభ్యులతో కలిసి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం అధ్యక్షుడు ఎన్.వి. టి.మాట్లాడుతూ క్రీడాకారులకు కళాకారులకు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని, ఈ యొక్క టోర్నమెంట్ టెన్త్ క్లాస్ వరకు విద్యార్థులకు నిర్వహించడం జరిగింది.విద్యార్థులలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి నిర్వహించాలని వారు తెలిపారు..దేవరకొండ నియోజకవర్గానికి అవుట్ డోర్ స్టేడియం అందుబాటులోకి రావాలని, ఇండోర్ స్టేడియం త్వరగా పూర్తి కావాలని దానికి ప్రజాప్రతినిధుల, అధికారుల సహాయ సహకారాలు ఉండాలని, దేవరకొండ నియోజకవర్గం క్రీడాకారులను కళాకారులను ఆదుకోవాలని, వాళ్లకు క్రీడాస్థలాలు అందుబాటులోకి వచ్చే విధంగా చూడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, భాస్కర్ రెడ్డి ,తాళ్ల సురేష్, డైరెక్టర్ వాసు, ఆంజనేయులు, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు రామకృష్ణ , హోటల్ అసోసియేషన్ అధ్యక్షులు రాజు ,రాక్ స్టార్ రమేష్ , కొండల్, కరాటే మాస్టర్ శ్రీను, గోపాల్, డాన్స్ మాస్టర్ జగన్, పిఈటి లు మురళి, రజిత, చరణ్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సిబ్బంది, చైతన్య స్కూల్ సిబ్బంది, ఎస్ పి ఆర్ స్కూల్ సిబ్బంది, మటిల్డ స్కూల్ సిబ్బంది, జెడ్పిబిహెచ్ఎస్ స్కూల్ సిబ్బంది, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వానికి ఆలేరు నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు-ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 27:



రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాష్ట్ర, ఆలేరు నియోజకవర్గ ప్రజల తరపున రాష్ట్ర ప్రభుత్వనికి,గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం రోజు రాష్ట్ర సచివాలయంలో 500కే గ్యాస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఆరు గ్యారెంటీల్లో మరో రెండు గ్యారెంటీలను అమలు చేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. జీవో రిలీస్ చేసినందుకు గ్యారెంటీల అమలుకు దశ దిశ నిర్దేశం చేసిన కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులకు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన సోషల్ మీడియా కన్వీనర్



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 27 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందినటువంటి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సంఘపాక సతీష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడు 6 గ్యారంటీల్లో భాగంగా 2 గ్యారంటీలో 500 కు గ్యాస్ సిలిండర్ మరియు 200 యూనిట్ల ఉచిత కరెంటు ని అమలు చేసినటువంటి సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ పథకాలతో పేద మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుంది రానున్న రోజుల్లో మరిన్ని పథకాలతో రాష్ట్ర ప్రజలకి ఆర్థిక భారం తగ్గే విధంగా అడుగులు వేస్తూ అభివృద్ధిలో దూసుకుపోతాం అని కాంగ్రెస్ పార్టీ సోషల్ కన్వీనర్ అన్నారు.



## యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులుగా ఏ.వెంకటేష్ నియామకం

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

వలిగొండ, ఫిబ్రవరి 27, (వార్త మిర్రర్) :

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూర్ గ్రామానికి చెందిన ఎలిమినేటి వెంకటేష్ ని మంగళవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎలిమినేటి వెంకటేష్ నియమిస్తూ జిల్లా అధ్యక్షులు జూపల్లి నగేష్,రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంపల్లి జంగయ్య వారికి నియామక పత్రం అందజేశారు. ఎలిమినేటి వెంకటేష్ మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతలను జాతి అభివృద్ధి కోసం ఎస్సీ రిజర్వేషన్ కోసం హక్కుల కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పనిచేస్తానని అదేవిధంగా జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా కమిటీ తరపున కొత్తగా నియమితులైన జిల్లా ఉపాధ్యక్షులకు అభినందనలు తెలిపారు.



## పల్స్ పోలియో శిక్షణా కార్యక్రమం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 27 రాయికల్ మండలంలోని మండలాభివృద్ధి అధికారి కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమం పై మంగళవారం మధ్యాహ్నం 2:00 గం.లకు మండలాధికారులతో మండల సమన్వయ కమిటీ సమావేశం మరియు ఏ.ఎన్.ఎం.లు,ఆశా కార్యకర్తలకు, అంగన్వాడీ టీచర్లకు పోలియో కార్యక్రమం పై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయనైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్స్ పోలియో మార్చి నెల తేదీ. 03.03.2024 ఆదివారం రోజున పోలియో బూత్ కేంద్రంలో అపుడే పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు వేయబడును. రెండవ రోజు, మూడవ రోజు ఇంటింటికీ వాక్సినేటర్స్ తిరిగి ఎవరైనా 0-5 చిల్డ్రన్ పోలియో చుక్కలు వేయించుకొనబడని పిల్లలకు వేయబడును. హైరిస్క్ ఏరియాల్లో (ఇటుక బట్టీలు, పౌల్ట్రిఫ్ఫార్మ్స్ , నో మార్స్ మొ.) మొబైల్ టీమ్ ద్వారా మండలంలోని అందరు పిల్లలకు పోలియో చుక్కలు వేయబడుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా కే సతీష్ కుమార్, ఎంపీడీవో బి చిరంజీవి, ఎంపీ ఓ కే సుష్మ, సిహెచ్ఓ కె.ప్రమీల, హెచ్ఈఓ ఎం.శ్రీనివాస్, హెచ్ఎస్ టి. శ్రీధర్, హెచ్ఎస్ టి రత్న మాణిక్యం ఏ.ఎన్.ఎం.లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## డ్రాగన్ ఫ్రూట్ కంటే వేయ్యి రేట్లు పోషకాలు ఉన్న భారతదేశం బ్రహ్మాజెముడు

### "బ్రహ్మాజెముడు నే పల్కజెముడు అని, డ్రాగన్ ఫ్రూట్ నే బుర్రజెముడు అని తెలంగాణ గ్రామ ప్రాంతాల్లో పిలుస్తారనేది వాడుక"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 27 :



బ్రహ్మాజెముడు ఔషధ మొక్క ఇంకా చెప్పాలంటే ఇటీవల ఈమధ్య కొత్తగా వచ్చిన చైనా నుంచి దిగుమతి అవుతున్న డ్రాగన్ ఫ్రూట్ కంటే 1000 రేట్లు పోషకాలు, ఔషధ గుణాలు కలిగిన అత్యుత్తమ పండు మన బ్రహ్మాజెముడు(బ్రహ్మాజెముడు మొక్కనే పల్కజెముడు అని పిలుస్తారు) పండ్లు. ఇవి పొలంగట్ల మీద పెన్సింగ్ లాగా పెంచుకొని పండ్లు వచ్చినప్పుడు తినొచ్చు.పిండినల్లి తప్ప మరే ఇతర కీటకాలు ఆశించవు. మన దేశంలో ఉన్న గొప్ప పండుని ప్రమోట్ చేసుకోవడం తెలియక ఇలా ఇతరదేశపు పంటలు వేసుకుంటున్నారు. డ్రాగన్ ఫ్రూట్ కంటే 1000 రేట్లు బి12 బీఏ, సీ విటమిన్లు కలిగిన మన బ్రహ్మాజెముడు. ఈ డ్రాగన్ ఫ్రూట్ మొక్కను బుర్ర జెముడు అని పిలుస్తారు. ఈ మొక్క చైనా దేశం దేశం నుండి దిగుమతి చేసుకునే దానికంటే ముందే ఉమ్మడి నల్లగొండ జిల్లా నేడు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో గల అసఫ్ నహర్(రాచకాల్వగా పిలుస్తారు)కాల్వ గట్టుపైన ఉన్నవి ఈ డ్రాగన్ ఫ్రూట్(బుర్ర జెముడు మొక్కలు చైనా కంటే ముందే భారతదేశంలో ఉన్నవి)ఇందులో ఔషధ గుణాలు ఉన్నవనీ తెలియకుండా ఉన్నందున చెల్కల గట్టుపై పశువులు, మేకలు, గొర్రెలు పంట చేనుల్లోకి రాకుండా అడ్డుగా ముళ్ళు ఉన్నందున కంప బదులుగా నాటేవారు. విజ్ఞానం అభివృద్ధి చెందినందున ఇప్పుడు బ్రహ్మాజెముడు మరియు బుర్రజెముడు(డ్రాగన్ ఫ్రూట్)ఆయుర్వేద ఔషదంగా ఉపయోగిస్తున్నారు.

## నేడు తెలంగాణలో ఉచిత విద్యుత్ రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాల ప్రారంభం ప్రజలకు ఇచ్చిన

### ఆరు గ్యారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో మాటతప్పొద్దని

### రేవంత్ అన్న ప్రభుత్వం మళ్ళీ నిరూపించింది

### గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతె శ్రీలత శోభన్ రెడ్డి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 27.... కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేసి తీరుతుందని నగర డిప్యూటీ శ్రీలత శోభన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు మోతే శోభన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు వారు తార్నాక లోని డిప్యూటీ మేయర్ కార్యాలయంలో మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులోకి మరో రెండు గ్యారెంటీలు అమల్లోకి తెచ్చి ప్రభుత్వం మాట నిలబెట్టుకుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇప్పటికీ రెండు గ్యారెంటీలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఈరోజు మరో రెండు గ్యారెంటీలు సామాన్య ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని ఇందులో భాగంగా రూ. 500 కు గ్యాస్ సిలిండర్ మరియు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా తెలంగాణ ప్రభుత్వం ప్రజల అందుబాటులోకి తెచ్చిందని ఇందుకు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు మోతే శోభన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు.



## కన్సస్ట్రక్షన్ ఇండస్ట్రీ డెవలప్మెంట్ కౌన్సిలింగ్ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమం

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 27(వార్త మిర్రర్ ):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలఅల్లందేవిచెరువు గ్రామంలో కన్సస్ట్రక్షన్ ఇండస్ట్రీ డెవలప్ మొంట్ కౌన్సిల్ వారి అద్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమం నిర్యహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగాసుర్వి యాదయ్యగౌడ్ హాజరై పది రోజులు జరిగే ఉచిత శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ' పల్లెల్లో నివసించే కార్మికులు కర్షకులు కార్మిక ఆరోగ్య ఇన్సూరెన్స్ ప్రీమియం వివిధ పథకాలు ద్వారా ప్రజలను అవగాహన కల్పించి స్వయం ఉపాధి కల్పిస్తున్న వారికి పథకాలు లభించే విధంగా చేపడుతున్న సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు స్వచ్ఛంద సంస్థ అడ్వైజర్ దండిగా అంజయ్య యాదవ్, సుర్వి రవి, గ్రామ ప్రజలు, తదితరులు శిబిరంలో పాల్గొన్నారు.



## ఉస్మానియా విశ్వవిద్యాలయం లో న్యాక్ గుర్తింపు పై ఊరిలో రెండు రోజుల జాతీయస్థాయి సదస్సు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 27 ....రాష్ట్ర ఉన్నత విద్యామండలి సహకారంతో ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాక్ గుర్తింపు పై రెండు రోజుల జాతీయ సదస్సును ప్రారంభించింది. ఓయూ సైన్స్ కళాశాలలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి పలువురు నిపుణులు హాజరై తమ ఆలోచనలను పంచుకుంటున్నారు. సమావేశానికి ముఖ్యవక్తగా హాజరైన న్యాక్ మాజీ డైరెక్టర్, ప్రొఫెసర్ వి.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ.... విద్యా ప్రమాణాలను పెంపొందించడంలో నాణ్యతా హామీ యంత్రాంగాల ప్రాముఖ్యతను వివరించారు. న్యాక్ గుర్తింపులో వస్తున్న మార్పులు... అందుకు అనుగుణంగా మెరుగు కావాల్సిన విభాగాలపట్ల దృష్టిసారించాలని సూచించారు. అధ్యాపకుల నిరంతర అధ్యయనం, సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా మెరుగవ్వటం, నూతన విద్యాబోధన పద్ధతులను అలవరచుకోవటం సహా ఆధునిక సాంకేతికతను అనుకూలంగా మలచుకోవటం లాంటి అంశాలపై ఆయన ప్రసంగించారు. అంతుకు ముందు సదస్సును ప్రారంభించిన ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి మాట్లాడుతూ... తెలంగాణలో సగటున 2.25 నుండి 2.5 లక్షల మంది విద్యార్థులు యుజి ప్రోగ్రామ్‌లను అభ్యసిస్తున్నారని, వారిలో 25,000 మంది విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ ఆధ్వర్యంలోని విశ్వవిద్యాలయాలలో సాంప్రదాయ పిజి కోర్సులలో చేరుతున్నారని తెలిపారు. సాంప్రదాయ పీజీ కోర్సుల్లో చేరే 76శాతం మంది మహిళా విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి కృషి చేయాలని అన్నారు.. 60-70అహతం మహిళా గ్రాడ్యుయేట్లు పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత ఉపాధి అవకాశాలను వెతకడం లేదని గుర్తు చేశారు. ఓయూ ఉపకులపతి ప్రొఫెసర్ దండెబోయిన రవిందర్ యాదవ్ స్వాగతోపన్యాసం చేస్తూ....బోధనలో నాణ్యత ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. న్యాక్ అసెస్‌మెంట్‌కు సిద్ధం కావాల్సిన అవసరాన్ని వివరించారు. ఉస్మానియా యూనివర్శిటీలో నాణ్యమైన విద్య, పరిశోధనలను అందించేందుకు మూడేళ్లలో తీసుకొచ్చిన సంస్కరణలను వివరించారు. ఉన్నత విద్యలో నాణ్యత హామీ, న్యాక్ ప్రమాణాలను చేరుకోవడంలో ఫ్యాకల్టీ ప్రిపరేషన్ కీలకమని... వివిధ అంశాలను పరిశోధించడం ఈ సెమినార్ లక్ష్యమని ఓయూ ఇంటర్నల్ క్వాలిటీ అసెస్మెంట్ సెల్... ఐక్యూఏసీ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. శిరీష వివరించారు. రెండు రోజుల సెమినార్ లక్ష్యాలను ఆమె వివరించారు. ఓఎస్డీ ప్రొఫెసర్ బి. రెడ్యానాయక్, యజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ జి. మల్లేశం, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎ. విజయ భాస్కర్ రెడ్డి, స్టాటిస్టికల్ సెల్ నుండి ప్రొఫెసర్ జె.ఉపేందర్, ప్రిన్సిపాల్స్, డీన్స్, డైరెక్టర్లు, దాదాపు రెండు వందల మంది అధ్యాపకులు క్యాంపస్, అనుబంధ కళాశాలల నుంచి ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



## చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించిన రజక నాయకులు

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి భువనగిరి జిల్లా కమిటీ

బీబీనగర్, ఫిబ్రవరి 27, వార్త మిర్రర్ :

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రుద్రవెల్లి,చిన్నరావులపల్లి గ్రామాలకు చెందిన గోరకంటి సాయిలు గుండెపోటు,అంబెపు రాజు రోడ్డు ప్రమాదం భువనగిరి మండలం చీమలకొండూరు గ్రామానికి చెందిన మరిపెల్లి రాజు రోడ్డు ప్రమాదంలో చనిపోయిన విషయం తెలుసుకొని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ వారివారి స్వగ్రామాలకు చేరుకొని ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్న జిల్లా ,రాష్ట్ర నాయకులు. వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని స్వర్గలోక ప్రాప్తి కలగాలని అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆత్మస్థైర్యాన్ని ఇవ్వాలని భగవంతున్ని కోరారు. ఈమధ్య కాలంలో రోడ్డు ప్రమాదాలు చాలా జరుగుతున్నాయి కావున యువత జాగ్రత్తలు పాటిస్తూ వాహనాలు నడపవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. పరామర్శించిన వారిలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంపల్లి జంగయ్య ,జిల్లా అధ్యక్షులు జూపల్లి నగేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాండ్ల బాల్ రాజ్ ,జిల్లా ఉపాధ్యక్షులు ఎలిమినేటి వెంకటేష్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు మరిపెల్లి శ్రీను,రాఘవపురం గ్రామ రజక సంఘం అధ్యక్షులు అంబటి చంద్రయ్య, చిన్నరావులపల్లి అంబెపు మధు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తికి మరకత శివాలయ ఆహ్వానం: దయాకర్ రాజు




శంకర్‌పల్లి: ఫిబ్రవరి 27: (వార్త మిర్రర్ న్యూస్): తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జి రాధా రాణిని మంగళవారం మరకత శివాలయం ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ ధూపాటి దయాకర్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం న్యాయమూర్తికి 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ చిత్రపటాన్ని చైర్మన్ దయాకర్ రాజు అందజేసి, ఆలయ చరిత్రను వివరించి, ఆలయానికి ఆహ్వానించారు. సమయం చూసుకొని తప్పకుండా చందిప్ప మరకత ఆలయాన్ని దర్శించుకుంటానని న్యాయమూర్తి రాధా రాణి పేర్కొన్నారు.



## నేడు శంకర్‌పల్లి మండల వైస్ ఎంపీపీ ఉప ఎన్నిక: చేవెళ్ల ఎన్నికల అధికారి డిఎల్ పిఓ సతీష్

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 27: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మండలం వైస్ ఉపఎన్నిక నేడు బుధవారం జరగనుంది. ఉప ఎన్నిక కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో జరగనుందని ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. మంగళవారం ఉప ఎన్నిక ఏర్పాట్లను చేవెళ్ల డిఎల్ పిఓ సతీష్ తో కలిసి ఎన్నికల అధికారులు పరిశీలించారు. ఉదయం 11 గంటలకు ఉప ఎన్నిక జరుగుతుందని ఎండిఓ పేర్కొన్నారు. ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు ఎన్నికలలో పాల్గొంటారు. ఇటీవల మిర్జాగూడ ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ కురుమ రాములమ్మ మరణంతో ఉప ఎన్నిక జరగనుంది.

## ఎమ్మెల్యే యాదయ్య కాంగ్రెస్ లో గెలిచి బీఆర్ఎస్ లోకి వెళ్లడం ఎంతవరకు సమంజసం: కాంగ్రెస్ యూత్ లీడర్ మోత్కుపల్లి మహిపాల్ యాదవ్



శంకర్‌పల్లి: ఫిబ్రవరి 27: (వార్త మిర్రర్ న్యూస్): చేవెళ్ల ప్రస్తుత ఎమ్మెల్యే కాలే యాదయ్య 2014 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ తరపున బీఫామ్ తీసుకొని గెలిచి బిఆర్ఎస్ పార్టీలో చేరడం ఎంతవరకు సమంజసం అని శంకర్‌పల్లి మండల కొండకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మోత్కుపల్లి మహిపాల్ యాదవ్ ప్రశ్నించారు? మంగళవారం విలేకరులతో మహిపాల్ యాదవ్ మాట్లాడుతూ సోమవారం ఎమ్మెల్యే యాదయ్య శంకర్‌పల్లి మున్సిపాల్టీకి చెందిన చైర్మన్, కౌన్సిలర్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన విషయం అందరికి తెలిసిందే. బిఆర్ఎస్ పార్టీ నుండి కొంత మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన విషయం విధితమే. కౌన్సిలర్ల పదవులకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఎమ్మెల్యే యాదయ్య అనడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు. ఎమ్మెల్యే యాదయ్య కూడా అప్పట్లో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసినట్లయితే, ఇప్పుడు కౌన్సిలర్లు కూడా బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసేవారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే యాదయ్య ప్రెస్ మీట్ లు పెట్టి కౌన్సిలర్లు రాజీనామా చేయడం అనేది సిగ్గుచేటని మోత్కుపల్లి మహిపాల్ యాదవ్ తెలిపారు.



## తల్లిదండ్రుల సేవలు మరువలేనివి

మందమర్రి ఫిబ్రవరి 27: వార్త మిర్రర్ ప్రతినిధి ప్రతి ఒక్కరి జీవితంలో వారి తల్లిదండ్రులు వారికి చేసిన సేవలు ఎవరు మరువ కూడదని మరవలేనివని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ అయుబ్ తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల పట్టణం లక్ష్మీ నగర్ శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా ఫ్యామిలీ ఫేస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులను పూలతో ఘనంగా సత్కరించి, ఆశ్చర్యకరమైన బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ అయుబ్ మాట్లాడుతూ, పిల్లలను చిన్నతనం నుండే నైతిక విలువలతో పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైతన్య పాఠశాలల ఏజీఎం రాజు, కోఆర్డినేటర్లు కోటేశ్వర్ రావు జయశ్రీ,రోజారాణి,డీన్ రమేష్, ప్రైమరీ,ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ లు ఆసియా, కృష్ణవేణి లు పాల్గొన్నారు.

## ప్రపంచ టైలర్స్ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య



ఆలేరు వార్త మిర్రర్ ఫిబ్రవరి 27: ప్రపంచ టైలర్స్ దినోత్సవ సందర్భంగా అలేరు లో బుధ వారం ఉదయం 11 గంటలకు బీసీ కాలనీ లో గల కమిటీ హాల్ లో ఆలేరు టైలర్స్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య హాజరవుతున్నారు. కావున కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ హాజరు కావలసిందిగా మనవి. యేం ఏ ఏజాస్, ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు.



## అలరించిన సింగరేణి పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

మందమర్రి ఫిబ్రవరి 27: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించిన పాఠశాల 49వ వార్షికోత్సవ వేడుకలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా జిఎం ఏ మనోహర్, సింగరేణి సేవాసమితి ఏరియా అధ్యక్షురాలు ఏ సవిత మనోహర్, ఏరియా ఎస్ఓటు జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్,ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ లు హాజరై, ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఏరియా జిఎం ఏ మనోహర్ మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల సంక్షేమానికి యాజమాన్యం ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. సింగరేణి కార్మికుల తో పాటు చుట్టుపక్కల గ్రామాల పిల్లలకు ఉన్నతమైన విద్యను అందించేందుకు సింగరేణి యాజమాన్యం పాఠశాలను నెలకొల్పి నిర్వహిస్తుందని తెలిపారు. ఈ పాఠశాల విద్యను అభ్యసించిన ఎంతోమంది విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగారని, వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి,జీవితంలో పైకి ఎదిగి సింగరేణి సంస్థకు పట్టణానికి, పాఠశాలకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఎంతో ఘనత చరిత్ర కలిగిన పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని, ఇదేవిధంగా ముందుకు సాగుతూ, మరింత మంది విద్యార్థులకు దారి చూపించి, వారిని ప్రయోజకులు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె పురుషోత్తం, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యదర్శి ఎం.ఎ. అక్బర్ కి ఘనంగా సన్మానం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 27రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామ పంచాయతి కార్యదర్శిగా గత 4 సంవత్సరాలుగా సేవలు అందించి గ్రామ ప్రజలతో, ప్రజా ప్రతినిధులతో కలిసి గ్రామాన్నీ అభివృద్ధికి కృషి చేసి గ్రామానికి రెండు ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులను సాధించి నేడు పదవి బదలి పై వెళ్తున్న పంచాయతి కార్యదర్శి ఎం.ఎ. అక్బర్ ని గ్రామ ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ నాయకులు ఘనంగా సన్మానించారు.



## ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు

మందమర్రి ఫిబ్రవరి 27: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి ఏరియాలో ఖాళీగా ఉన్న ఆఫీస్ అటెండెంట్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి మంగళవారం ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో దరఖాస్తు చేసుకున్న ఇంటర్నల్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈసందర్భంగా సింగరేణి అధికారులు మాట్లాడుతూ, ఆఫీస్ అటెండెంట్ (టి అండ్ ఎస్ (గ్రేడ్ హెచ్) రెండు పోస్టులకు గాను 33 మంది ఇంటర్నల్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 30 మంది అభ్యర్థులు హాజరయ్యారని, ముగ్గురు అభ్యర్థులు గైర్హాజరయ్యారు తెలిపారు.అదేవిధంగా రికార్డ్ అసిస్టెంట్(టి అండ్ ఎస్ గ్రేడ ఈ) రెండు ఉద్యోగాలకు నలుగురు ఇంటర్నల్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా నలుగురు హాజరయ్యారన్నారు. హాజరైన అభ్యర్థులందరికీ ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హులను ఎంపిక చేస్తామని సెలక్షన్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెలెక్షన్ కమిటీ సభ్యులు ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఐఈడీ డీజీఎం రాజన్న, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివైపిఎం సత్యబోస్ లు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల్లో ముందుకు సాగాలి

మందమర్రి ఫిబ్రవరి 27: వార్త మిర్రర్ ప్రతినిధి బ్రిటిష్ పాలన నుండి దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎంతో మంది మహానుభావులు అలుపెరుగని పోరాటం చేశారని, ఎంతోమంది తమ ప్రాణాలను సైతం తృణపాయంగా అర్పించి స్వాతంత్ర్య పోరాటంలో పాల్పంచుకున్నారని,అటువంటి మహనీయుల అడుగుజాడల్లో నేటి యువత ముందుకు సాగాలని మాజీ ఆర్మీ జవాన్, ప్రస్తుత సింగరేణి సెక్యూరిటీ గార్డ్ రాజేష్ పిహ్వాల్, ఆయన సతీమణి రాణి పిహ్వాల్ లు పిలుపునిచ్చారు.పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య సమర యోధుడు చంద్రశేఖర్ అజాద్ 93వ వర్థంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె పురుషోత్తం తో కలిసి అజాద్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ,ఎందరో వీరుల బలిదానం ఫలితమే నేటి మన స్వతంత్ర భారతదేశమని, దేశ స్వాతంత్ర్యోద్యమంలో సాయుధ పోరాటం చేసి,చిన్న వయసులోనే అమరుడైన గొప్ప వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ అని,ఆయన పోరాట పటిమను కొనియాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించి, తెల్ల దొరల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు ఆజాద్ అని తెలిపారు. దేశ ప్రజల రక్షణ కోసం ధర్మ యుద్ధమే సరైనదని నమ్మి, మహాత్మాగాంధీ నడిపిన సహాయ నిరాకరణోద్యమంలో చురుగ్గా పాల్గొని, పదిహేనేళ్ల ప్రాయంలోనే అరెస్టయ్యారని,సహాయ నిరాకరణోద్యమం ఆజాద్‌లో దాగి ఉన్న విప్లవవాదిని మేల్కొలిపిందని వివరించారు. ఎలాగైనా సరే దేశాన్ని బ్రిటీష్ కబంధ హస్తాల నుండి విడిపించాల్సిందేనని బలంగా నిశ్చయించుకుని, హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ ను స్థాపించి,సాయుధ పోరాటాన్ని జరిపి, చివరికి తన చావు శత్రువుల చేతుల కాదు, తన చేతుల్లో తన రివర్వల్ తో తానే కాల్చుకొని,తన పోరాట పటిమును కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియెట్ పరీక్షలకు సర్వం సిద్ధం



మందమర్రి ఫిబ్రవరి 27: వార్త మిర్రర్ ప్రతినిధి

ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుండి ప్రారంభం కానుండడంతో పరీక్షల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం నుండి మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం అవుతుండగా గురువారం నుండి ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమవుతున్నాయి.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు.బుధవారం నుండి మార్చి 19వ తేదీ వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన తాగునీరు అందుబాటులో ఉంచారు. పట్టణంలో ప్రభుత్వ ఆదర్శ(మోడల్)పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.బుధవారం నిర్వహించా మొదటి సంవత్సరం పరీక్షకు మోడల్ స్కూల్ 289,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 322మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారు. కాగా పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు,క్యాలిక్ లేటర్లు, వాచెస్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకువెళ్లేందుకు అనుమతి లేదని, పరీక్ష ప్యాడ్, పెన్నులు, హాల్ టికెట్ తో మాత్రమే పరీక్షకు హాజరు కావాలని సూచించారు. ఇన్విజిలేటర్లు, ఇతర పరీక్షల అధికారులకు సైతం ఇది వర్తిస్తుందని పరీక్ష నిర్వహణ అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాలకు కనీసం అర్ధగంట ముందుగా చేరుకోవాలని, ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా లోనికి అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు.ఇంటర్ పరీక్షలు జరిగే కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలులో ఉంచారు.అదేవిధంగా సమీపంలోని జిరాక్స్ సెంటర్ లను పరీక్ష ముగిసే వరకు మూసి వేయాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా మోడల్ పాఠశాల పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్ గా ఆ పాఠశాల ప్రిన్సిపల్ కేంద్రానికి జయకృష్ణారెడ్డి,ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్ గా ఆ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణయ్య నియమితులయ్యారు. బుధవారం ఆయా పరీక్ష కేంద్రాలను అధికారులు పరిశీలించారు.



## గ్యారెంటీ పథకాలు అమలు హర్షనీయం: జ్యోతి భీమ్ భరత్

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 27: (వార్త మిర్రర్ న్యూస్): తెలంగాణలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి అమలు హర్షనీయమని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ జ్యోతి భీమ్ భరత్ అన్నారు. శంకర్‌పల్లి నాయకులతో కలిసి జ్యోతి చేవెళ్లలో మంగళవారం మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాల అమలు మాట తప్పకుండా రేవంత్ ప్రభుత్వం ప్రవేశపెట్టడం గొప్ప విషయమని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను ప్రజలకు అందుబాటులోకి తీసుకరావడం హర్షనీయమన్నారు.

## మానవతా దృక్పధాన్ని చాటుకున్న ఎస్ఐ కె. రంగారెడ్డి



మర్రిగూడ, ఫిబ్రవరి 27, వార్త మిర్రర్ : ఒక వైపు డ్యూటీ మరో వైపు మానవత్వాన్ని చాటి తన ఔధార్యాన్ని చాటుకున్నారు మర్రిగూడ మండలం ఎస్ఐ కె. రంగారెడ్డి గారు.. ఈ మధ్య కాలంలో రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పగిల్ల వెంకటేష్, రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ, మృతి చెందిన విషయం అందరికి తెలిసిందే. వెంకటేష్ కష్టం మీదే ఆధారపడి బ్రతుకున్న భార్య, ఇద్దరు చిన్నారులు ఉండటంతో, అతని మరణం కుటుంబాన్ని అంధకారంలోకి నెట్టివేసింది. మొదటి నుండే కష్టం చేసి బ్రతికే వీరి కుటుంబానికి, కనీసం సొంత భూమి కూడా లేదు. వెంకటేష్ అకాల మరణం గ్రామస్థులను సైతం కలచివేసింది. తోచిన సహాయం చేస్తూ వెంకటేష్ స్నేహితులు, వారి కుటుంబానికి చేదోడుగా నిలిచారు. ఈ పరిస్థితులను గమనించిన గౌరవనీయులు మన మర్రిగూడ ఎస్ఐ కె. రంగారెడ్డి గారు వారి కుటుంబ పరిస్థితిని చూసి చలించిపోయారు. తన వంతుగా 10 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఎస్ఐ రంగారెడ్డి చేసిన సహాయానికి మండల ప్రజలు అభినందించారు. లాఅండ్ఆర్డర్ ని కంట్రోల్ చేస్తూనే, మరో పక్క తన సేవా గుణాన్ని చాటుకోవటం పట్ల ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు స్థానికులు. ఖాకి బట్టల వెనుక ఉన్న వారి స్వచ్ఛమైన మనసుకు ఎవరైనా సలాం కొట్టవలసిందే...



## మానవసేవే మాధవసేవ దాతృత్వాన్ని చాటుకున్న నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డికి అభినందనలు దీర్ఘకాల వ్యాధిగ్రస్తుడుకి రూ" పదివేల ఆర్థిక సహాయం అందించిన నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి ట్రస్ట్ జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి


మంగపేట, ఫిబ్రవరి 27,వార్త మిర్రర్ మానవసేవే మాధవ సేవ అని ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్న నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు మంగళ వారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో దీర్ఘకాలంగా బాధపడుతున్న చెట్టుపల్లి వెంకటేశ్వర్లు (బొంబాయి) వైద్యం చేయించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకుని వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి రూ" పదివేలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాంబశివరెడ్డి మాట్లాడుతూ గడచిన మూడు సంవత్సరాలుగా వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్ నాసిరెడ్డీ విజయభాస్కర్ రెడ్డి అనేక సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించటం అభినందనీయమన్నారు వినయ్ కుమార్ రెడ్డి ట్రస్ట్ ద్వారా మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సాంబశివరెడ్డి ఆకాంక్షించారు పేద దళిత కుటుంబమైన చెట్టు పెల్లి వెంకటేశ్వర్లు (బొంబాయి) కుటుంబానికి ఈరోజు సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు స్వచ్ఛంద సంస్థలు, ట్రస్టులు ఈ పేద కుటుంబాన్ని ఆదుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని సాంబశివరెడ్డి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు గౌరవ సలహాదారునాసిరెడ్డి నాగిరెడ్డి గ్రామస్తులు కటుకూరి శేషయ్య తొండపు సంజీవరెడ్డి నాసిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి లక్ష్మారెడ్డి షేక్ మోయునుద్దిన్ ధూళిపాల బాలకృష్ణ ఎలగొండ సమ్మయ్య దూలగొండ నారాయణ శెట్టిపల్లి నరసింహారావు శెట్టిపల్లి రాజు మరియు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు




## మండలపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పల్స్ పోలియోపై సమావేశం

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 27మార్చి 3వ తేదీ నుండి జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం నాడుఇబ్రహింపట్నం డివిజన్ డిప్యుటీ డిఎం.హెచ్.ఓ. డాక్టర్ ధరణి కుమార్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూమార్చ్ 3 వ తేదీ నుండి 5 వతేదీ వరకు "పల్స్ పోలియో" కార్యక్రమము నిర్వహించబడునని తెలిపారు. ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలో మొత్తం 8" పిహెచ్సీలు, 1 పి.పి. యూనిట్ ద్వారా గుర్తించబడిన 0–5 స%శీ%వత్సరాల పిల్లల స%శీ%ఖ్య 63,204.మొత్తము డివిజన్ జనాభా 5,50,387మొత్తము గృహాల సంఖ్య 1,28,1530–5 సంవత్సరాల పిల్లల సంఖ్య 63,204ఈ పిల్లలకు పోలియో చుక్కలు అందించడాకి చేసిన ఏర్పాట్లుపల్స్ పోలియో బూతులు 286,పల్స్ పోలియో వ్యాక్సినేటర్ లు 1144,ఇంటించి సర్వే చేయడానికి టీముల సంఖ్య 572,రూట్ సూపర్ వైజర్స్ 29,మొబైల్ టీమ్స్ 10,ట్రాన్సిట్ పాయింట్స్ 06,హైరిస్క్ ఏరియా (హెచ్ ఆర్ ఏ సైట్స్) 106,గృహాలు1816,జనాభ5818, 0–52 పిల్లలు 954వీరందరికి పోలియో చుక్కలు అందించదానికి శిక్షణ కార్యక్రమాలు, మండల శిక్షణా కార్యక్రమాలు, మున్సిపాలిటి కమిషనర్ లలో కోఆర్డినేషన్ చేయడం జరిగింది. పైనతెలిపిన ప్రకారము అందరికి (0–5) సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు అందంజేయదానికి డివిజన్ పరిధిలో ప్రజలు సహకరించగలరని సమావేశంలో ఇబ్రహీంపట్నం డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ ధరణి కుమార్ కోరారు.

## చేవెళ్ల సభకు హాజరైన శంకర్‌పల్లి కాంగ్రెస్ నాయకులు



శంకర్‌పల్లి: ఫిబ్రవరి 27: (వార్త మిర్రర్ న్యూస్): చేవెళ్ల మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి సభ మంగళవారం జరిగింది. ఈ సభకు శంకర్‌పల్లి మండల, మునిసిపల్ కేంద్రం నుండి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. సభకు హాజరైన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు రాములు, వాణి ప్రకాష్, లావణ్య శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, సంధ్యారాణి అశోక్ కుమార్, తోఫిక్, సీనియర్ నాయకులు షేరి అనంత్ రెడ్డి, మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ నసిరుద్దీన్, మాజీ ఎంపీటీసీ ఎజాస్, మాజీ సర్పంచ్ శ్రీధర్, మహబూబ్ హుస్సేన్, ప్రశాంత్ కుమార్, శ్రీకాంత్, మల్లికార్జున్, అస్లాం, పెంటయ్య, శివ పాల్గొన్నారు.

# ఆశించిన తెలంగాణ కోసం తెలంగాణ వాదులు సమీక్షించుకోవాలి...పత్రికా సంపాదకులు కే. శ్రీనివాస్

## -ఓయూలో రెండో రోజు సోషియాలజీ జాతీయ సదస్సు

సికింద్రాబాద్ ,వార్త మిర్రర్ ఫిబ్రవరి 27 ....రాష్ట్రం రాకముందు ఆశించిన లక్ష్యాలు, ఆశయాల సాధనకు నేటి తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ వాదులు సమీక్షించుకొని మెరుగైన సమాజం కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆంధ్రజ్యోతి పత్రికా సంపాదకులు కే .శ్రీనివాస్ పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో " తెలంగాణ పునర్నిర్మాణము :ఎమర్జింగ్ ఇష్యూస్, పాలసీ ఇంటర్వెన్షన్స్ అండ్ డెవలప్మెంట్ ప్రాస్పెక్ట్ అనే అంశంపై మూడు రోజుల జాతీయ సదస్సు ఓయూ లో ప్రారంభమైంది. ఓయూ ఆర్ట్స్ కళాశాలలో రెండో రోజు మంగళవారం " రీకన్స్ట్రక్షన్ ఆఫ్ తెలంగాణ స్టేట్: పాలసీ ఇంటర్వెన్షన్ అండ్ డెవలప్మెంట్ ప్రాస్పెక్ట్స్" అనే అంశంపై ప్లీనరీ సెషన్ ను నిర్వహించారు. ఈ సెషన్ కు ప్రొఫెసర్ నీల రాములు చైర్మన్ గా వ్యవహరించగా గెస్ట్ స్పీకర్ గా హాజరైన పత్రిక సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ పునర్నిర్మాణము అంటే భవనాలు కూల్చి కట్టడం కాదన్నారు. బంగారు తెలంగాణ అనే భావన ఒక అబద్ధపు ప్రచారమేనన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ పాలనలో పునర్నిర్మాణం గురించి పదేపదే మాట్లాడుతూ ఈ భావనను దుర్వినియోగం చేశారన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న ఉద్యమ సమాజాన్ని రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ వదిలివేశారన్నారు. ఇప్పుడు అదే ఉద్యమ సమాజం సమీక్షించుకొని గత ప్రభుత్వం లాగా చేయవద్దని ప్రస్తుత ప్రభుత్వంపై ఆకాంక్షల, అభివృద్ధి తెలంగాణ కోసం వత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. పునర్నిర్మాణం అనే భావనలో ప్రధానమైనవి సామాజిక తెలంగాణ, ప్రజాస్వామిక తెలంగాణ అని ఆయన వివరించారు. సామాజిక సమానత్వం తో పాటు అభివృద్ధిలో వివిధ వర్గాల ప్రజల, వివిధ రంగాల వ్యక్తుల భాగస్వామ్యాన్ని ప్రభుత్వం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందరం కలిసి రాష్ట్రం సాధించుకున్నట్లే అందరం కలిసి విధాన నిర్ణయాల్లో భాగస్వాములై అభివృద్ధి కోసం కృషి జరగాల్సిన అవసరం ఉందన్నారు. టిఆర్ఎస్ పార్టీకే కాకుండా కాంగ్రెస్ పార్టీ కూడా ఒక అభివృద్ధి విధానం లేదన్నారు. అభివృద్ధి అంటే కొంత సంక్షేమం, కొంత మౌలిక వసతుల కల్పనే కాదు ....దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. ఇందులో నైపుణ్యాల శిక్షణ, వస్తు ఉత్పత్తి రంగం, ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీ మొదలైనవి ప్రాధాన్యత రంగాలుగా గుర్తించాలన్నారు. తెలంగాణలో పెట్టే పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగాలు దక్కాల్సిన అవసరం ఉంది అన్నారు. ఒకసారి తమిళనాడు ద్రవిడియన్ మోడల్ ఆఫ్ డెవలప్మెంట్ ను పరీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. భాషా సంస్కృతుల పరిరక్షణతో పాటు సామాజిక అభివృద్ధి మిళితమై ద్రవిడియన్ మోడల్ డెవలప్మెంట్ ఉంటుందన్నారు. చంద్రబాబు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, కెసిఆర్ లకు ఎలాంటి తేడా లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మానవ వనరులను ఉపయోగించుకోవాలని, ప్రతిభకు తగిన అవకాశాలు దక్కాలన్నారు.ఆమ్ ఆద్మీ పార్టీ, డీఎంకే పార్టీల ప్రభుత్వాలు విద్య వైద్య రంగానికి ఎంతటి ప్రాధాన్యత ఇస్తున్నాయో చూసి ప్రభుత్వాలు నేర్చుకోవాలన్నారు. ఆముదాల పంట దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉన్న ఆముదాల ప్రాసెసింగ్ యూనిట్ తెలంగాణకు రాకుండా గుజరాత్ రాష్ట్రానికి ఎందుకు తరలి వెళ్ళింది అన్నారు . రాష్ట్రం ఏర్పడిన 2014 తర్వాత నాటి టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఒక అభివృద్ధి విధానమే లేదన్నారు. రాజకీయ ఆదాయాల కోసమే పనులు ప్రాజెక్టులు చేపట్టారన్నారు. నేడు




ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి కూడా మూసి ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్నారని ఇప్పుడు పెద్దగా చేపట్టాల్సిన ప్రాజెక్టు లేనందు వల్లే రాజకీయ ఆదాయాల కోసమే మూసి ప్రాజెక్టును గురించి ప్రాధాన్యత అంశంగా మాట్లాడుతున్నారని చెప్పారు. అప్పులు తీసుకువచ్చి ప్రాజెక్టులు చేపట్టడం సులభమే కానీ అసలు వడ్డీల భారం ప్రజలపై పడదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఆకాంక్షల కనుగుణంగా రాష్ట్రంలో కొత్త అభివృద్ధి నమూనాకు అవకాశం ఉందా ? అని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మూతపడిన అజంజాహి, సిర్పూర్ కాగజ్నగర్ మిల్లులను ఎందుకు పునరుద్ధరించడం లేదని ఆయన తెలంగాణ ప్రభుత్వాలను ప్రశ్నించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో కూడా అనుకున్నవి చేపట్టవచ్చున్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ పండుగను అధికారికంగా చేశారు తప్ప చిన్న నీటి వనరులు, వ్యవసాయ రంగ సుస్థిర ప్రగతికి ఏం చేయలేదన్నారు. తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న 20 లక్షల మంది నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వమే ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించడం కుదరదు అన్నారు. అందువల్ల పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షేమ పథకాలు అవసరమే అయినప్పటికీ తెలంగాణ అభివృద్ధి కోసం ఆయా రంగాల వ్యక్తులను ప్రభుత్వమే భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గత టీఆర్ఎస్ పాలనలో యూనివర్సిటీలను భ్రష్టు పట్టించి శిథిలావస్థకు చేర్చారన్నారు. ఇంకా ఈ ప్లీనరీ సెషన్లో పొలిటికల్ సైన్స్ ఎమినెంట్ ప్రొఫెసర్ కే శ్రీనివాసులు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలన విధానాలపై సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి పేరుతో అసమానతలను కెసిఆర్ ప్రభుత్వం పెంచిందన్నారు. నేడు విభిన్న రంగాల రంగాల్లో మార్పుతో కూడిన అభివృద్ధి నమూనా కావాల్సిన అవసరం ఉందన్న ఉందన్నారు. తెలంగాణ పునర్ నిర్మాణంలో రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అంశాలు మిళితమై ఉన్నాయి అన్నారు. విధాన నిర్ణయాల్లో సగమగ్రమైన దృక్పథం తోపాటు ఆయా రంగాల వ్యక్తుల భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు. వెనుకబడిన వర్గాల సామాజిక ప్రగతి తో పాటు సామాజిక న్యాయం, రాజకీయ అధికారం, సామాజిక అధికారం మొదలైనవి తెలంగాణ అభివృద్ధి నమూనాలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇక్ ఫై యూనివర్సిటీ ప్రొఫెసర్ కోటిరెడ్డి, ప్రొఫెసర్ గంటా చక్రపాణి లు ప్రసంగించారు. సోషియాలజీ జాతీయ సదస్సు డైరెక్టర్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతా గణేష్, సోషియాలజీ బి ఓ ఎస్ చైర్మన్ ప్రొఫెసర్ పి విష్ణు దేవ్, జాతీయ సదస్సు కో డైరెక్టర్ డాక్టర్ బినవేని రామ్ షఫర్డ్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగు నీటి సమస్యపై ఎమ్మెల్యే స్పందించాలి

## -మున్సిపాలిటీ అధికారులు ఇంటింటికి నల్లా ఏర్పాటు చేయాలి

## -మణుగూరు లిసామాజిక కార్యకర్త కర్నె రవి డిమాండ్



మణుగూరు, ఫిబ్రవరి 27, వార్త మిర్రర్ మణుగూరు మున్సిపాలిటీని ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా 2005 లో ఏర్పాటు చేసారని, అయితే నాడు కొందరు సామాజిక కార్యకర్తల కృషితో ఉమ్మడి హైకోర్టు ద్వారా మణుగూరు పంచాయతీగా కొనసాగించాలని స్టే తీసుకొని వచ్చామని మణుగూరు సామాజిక కార్యకర్త కర్నె రవి అన్నారు. మున్సిపాలిటీ అధికారులు ఏదేని కేసుల విషయంలో మణుగూరును గ్రామ పంచాయతీగా పరిగణలోకి తీసుకోని పన్నులు వసూలు చేస్తున్నాము అని కోర్టుకు లిఖిత పూర్వకంగా తెలియజేస్తున్నారని, కానీ వాస్తవానికి ఇక్కడ మాత్రం మున్సిపాలిటీ పన్నులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో పాత మణుగూరులో ఇంటిఇంటికి వేసిన నల్లా కనెక్షన్లు తొలగిస్తూ ప్రజల్ని ఇబ్బందులు పెడుతున్నరని, రానున్న ఎండాకాలంలో ప్రజల పరిస్థితి ఏంటో పినపాక నియోజకవర్గం శాసనసభ్యుడు పాయం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో అవినీతి అక్రమాల జరుగుతున్నాయని ఫిర్యాదు చేసినప్పటికీ భద్రాద్రి కోత్తగూడేం జిల్లా కలెక్టర్ పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ మున్సిపల్ %జణహీూ% హైదరాబాద్ కు ఆధారాలతో సహా ఇచ్చిన చర్యలు లేవన్నారు. తక్షణమే ఎమ్మెల్యే పాయం ఈ విషయంపై ద్రుష్టి సారించి, ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్ ఏర్పాటు చేసి, వచ్చే వేసవిలో ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. లేకపోతే ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు...




# పి ఆర్ ఆర్ ఫౌండేషన్ కృషి అభినందనీయం యాచారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి27

పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాచారం మండల ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మంగళవారం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాచారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని వివిధ రంగాలలో వివిధ హోదాలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నతమైన స్థానంలో స్థిరపడిన వారేనని, కాబట్టి విద్యార్థులకు తొలిమెట్టు పదవ తరగతని ఆయన అన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాదని లక్ష్యం మనకుంటే గమ్యం చేరవచ్చని అంతరిక్షాలకి వెళ్లిన విద్యార్థులుకూడా పేద కుటుంబాలను చూసి పట్టుదలతో సాధించిన వారేనని విద్యార్థులు జ్ఞానాన్ని సంపాదిస్తే ఎక్కడికి వెళ్ళినా ఎలాగైనా మన కాళ్ళ మీద మనం నిలబడవచ్చునని ఆయన అన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా మంచి మార్గం వైపు శ్రద్ధగా అడుగులు వేస్తూ జీవితాన్ని మలుచుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల పైన ఉందన్నారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు మారుమూల గ్రామంలో ఉన్నటువంటి పేద విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు చేపట్టి విద్య వైద్య అభివృద్ధికి పి ఆర్ ఆర్ ఫౌండేషన్ కృషి చేయాలని ఆయన అన్నారు. దీంతోపాటు పెరుగుతున్న విషసంస్కృతి పై మద్యం, డ్రగ్స్ వంటివాటిపై సాంస్కృతిక కళలద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేయాలని ఆయన అన్నారు. అనంతరం ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు లాస్ట్ మినిట్ రివిజన్ బుక్స్ మెటీరియల్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ అమీన, రాములు, కోటేష్, ముత్తయ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ మున్సిపాలిటీ వార్షిక బడ్జెట్ అంచనాల వ్యయం 72.52 కోట్ల రూపాయలు లిచైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 27:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మునిసిపల్ 2024-25ఆర్థిక సంవత్సరానికి అంచనా ఆదాయం 72.52కోట్ల రూపాయలు, అంచనా వ్యయం 72.52కోట్ల రూపాయలతో కౌన్సిల్ సమావేశం ఆమోదించిందని మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కమీషనర్ ఎండి. యూసుఫ్ తెలిపారు మంగళవారం మునిసిపల్ సమావేశ హాల్లో జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో రానున్న ఆర్థిక సంవత్సరానికి నేటికి నగదు నిల్వ 793.35లక్షలతో బడ్జెట్ రూపొందించామని తెలిపారు. నాన్ ప్లాన్, నాన్ గ్రాంట్స్, ఇతర గ్రాంట్లు రూ.32.35కోట్లు రాగలవన్నా ఆశాభావం వ్యక్తం చేశారు. ఆస్తిపన్ను, స్థాంప్ డ్యూటీతో రూ9.33కోట్లు, పన్నేతర వనరుల ద్వారా రూ1.95కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్స్, రుణాల రూ.33లక్షలు రాగలవని ఆయన తెలిపారు. అదే అంచనా వ్యయంలో ఔట్ సౌర్సింగ్, కాంట్రాక్టు సిబ్బంది వేతనాలకు రూ.9.62కోట్లు, గ్రీన్ బడ్జెట్ వ్యయం రూ1.98కోట్లు, ప్రజా సౌకర్యాలు కల్పనకై పనులు చేపట్టెందుకు 15వఆర్థిక సంఘం నిధులు రూ.5కోట్లు రాగలవని, పట్టణ ప్రగతి మాచింగ్ గ్రాంట్ రూ5కోట్లు, అమృత్ సిటీస్ కింద రూ4కోట్లు రాగలవని తెలిపారు. సంవత్సరంలో చేపట్టబోయే పనుల గురించి వివరించారు. కౌన్సిల్ సమావేశంలో మునిసిపల్ ఎండియూసుఫ్, మునిసిపల్ ఇంజనీర్ వినోద్, ఏఇ వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ కళ్యాణి, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణలున్నారు.



# చట్టసభల్లో బీసీల వాటా సాధన కోసం మహా పాదయాత్ర కరపత్రాల ఆవిష్కరణ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 27:-( వార్త మిర్రర్) తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేంద్ర గౌడ్ చట్టసభల్లో బీసీల వాటా సాధన కోసం తలపెట్టిన మహా పాదయాత్ర కార్యక్రమం కరపత్రాలను తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మంగళవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ ఆవిష్కరించారు అనంతరం మాట్లాడుతూ మేమెంతో మాకు అంత నినాదంతో చట్టసభల్లో బిసి వాటా, కులగణన ఆధారంగా రిజర్వేషన్ల సాధనకై రాష్ట్ర నాయకత్వం మార్చి 1న మీర్ గానిపల్లి గ్రామం నుండి కిలాషపూర్ కోట వరకు చేపడుతున్న మహా పాదయాత్ర కార్యక్రమాన్ని ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ప్రకటించాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న పాదయాత్ర ద్వారా 60 శాతం ఉన్న బీసీ జనాభాకు 15% రిజర్వేషన్లే కల్పించడాన్ని ఎండగడుతూ బీసీల హక్కుల సాధన ధ్యేయంగా ప్రజలను చైతన్యవంతులు చేస్తూ ముందుకు సాగే మానరేందర్ అన్నను ఆశీర్వదించాలని కోరారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రనాయకులు సరికొండ రిషికేశ్వరరాజు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న గౌడ్ రజక సంఘం రాష్ట్ర నాయకులు నల్లగంతులు నాగభూషణం బీసీ రాష్ట్ర నాయకులు జయరాజు, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు కుమ్మరికుంట సుధాకర్, యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి చేగుండి మురళి యాదవ్, పూసల సంఘం జిల్లా అధ్యక్షులు పొదల శ్రీనివాస్ రాష్ట్ర రమణ తెలంగాణ బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రామరాజు యాదవ్ మండల అధ్యక్షులు నరేష్ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి... టీఎస్ ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ

సికింద్రాబాద్,వార్త మిర్రర్ ఫిబ్రవరి 27 ... ఎన్నో సంవత్సరంలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని డప్పు, చెప్పు వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 13న చలో హైదరాబాద్ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన నగరంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో మాట్లాడుతూ డప్పునే జీవనాధారంగా ఉన్న కళాకారులకు రూ.5000 వేల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. చెప్పు కుట్టే వృత్తిదారులకు నెలకు రూ. 5000 పెన్షన్ ఇవ్వాలని, దళిత బంధు పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, ఎంపిక చేసిన వారికి వెంటనే మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంత్రివర్గంలో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని ట్యాంక్ బండ్ పై సదా లక్ష్మమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి యువసేన రాష్ట్ర అధ్యక్షులు పొట్ట పెంజర రమేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు వెంకట్ మాదిగ, ఎంఎస్ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వరిగడ్డి చందు మాదిగ, కోర్ కమిటీ సభ్యులు మల్లేష్ మాదిగ, బల్గర్ హుస్సేన్ మాదిగ,బండారి శ్రీనివాస్ మాదిగ, చిలక మారి గణేష్ మాదిగ, సాప కృష్ణ, నాంపల్లి మాదిగ, డప్పు శివరాజ్ మాదిగ, యాదగిరి మాదిగ, వేణుగోపాల్ మాదిగ, పాలడుగు శ్రీనివాస్ మాదిగ, వరలక్ష్మీ మాదిగ, మేరీ మాదిగ తో పాటు పలువురు పాల్గొన్నారు.



# నేటి నుండి పకడ్బందీ ఏర్పాట్ల మధ్య ఇంటర్ పరీక్షలు

మిర్యాలగూడ ఫిబ్రవరి 28:- (వార్త మిర్రర్) సీసీ కెమెరాల నిఘాలో, పక్కడ్బంది ఏర్పాట్ల మధ్య తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 28 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం అవుతున్నాయి. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులకు అనుమతించమని ఇంటర్ బోర్డు అధికారులు కఠిన నిబంధనలను అమలు చేస్తున్న విషయం విధితమే. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలను, మొబైల్ ఫోన్లను అనుమతించరని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు పేర్కొన్నారు. ఇంటర్ పరీక్షలలో ఒక విద్యార్థికి బదులు మరో విద్యార్థి పరీక్ష రాసిన, ఎవరైనా పరీక్షల్లో కాపీ కొట్టిన అలాంటి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఇంటర్ బోర్డు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇంటర్ పరీక్షలలో మిర్యాలగూడ పట్టణంలో 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, చర్చి రోడ్డులోని కేఎల్ఎన్ జూనియర్ కళాశాల, వాగ్దేవి జూనియర్ కళాశాల, సాకేత (కె.ఎల్.ఎన్ బాలికల) కళాశాల, సీనాప్సి జూనియర్ కళాశాల, టాకా రోడ్డులోని శ్రీ గౌతమి జూనియర్ కళాశాల, హనుమాన్ పేట బైపాస్ రోడ్డులోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (పాత వాసవి కళాశాల భవనం) పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్మెంటల్ ఆఫీసర్, ప్రతి 24 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ చొప్పున అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. ప్రతి కేంద్రంలో వైద్య సిబ్బంది, మంచినీటి సౌకర్యం కల్పించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్షలు జరిగే సమయం వరకు జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని అధికారులు కోరారు.



# చిలకలగూడలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసిన జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ సిబ్బంది

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 27.. సికింద్రాబాద్ సర్కిల్-29 జోనల్ కమిషనర్ మరియు డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ సికింద్రాబాద్ సర్కిల్-29 పరిధిలో అవసరమైన నోటీసులు జారీ చేసి చిలకలగూడలో అనధికార నిర్మాణాలను కూల్చివేసింది. ఈ కూల్చివేత కార్యక్రమంలో ఏసీపీ రజిత, టీపీఎస్ సరిత, వార్డు టౌన్ ప్లానర్లు ప్రకాష్, మౌనిక, చైన్మెన్ నాగయ్య, ఆంజనేయులు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.




# రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న బెజ్జంకి పోలీసులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27 సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గాగిల్లపూర్ గ్రామ మోయతుమ్మెద వాగు నుండి నిర్ణీత సమయం దాటిన తరువాత ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను బెజ్జంకీ క్రాసింగ్ పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు..గ్రామంలోని ట్రాక్టర్లకు 20 మించి పర్మిషన్,పర్మిషన్ లేకుండా నడిచేవి ఇంకోన్ని,నెంబర్ ప్లేట్ ఉండవు ఏదైనా ప్రమాదం సంభవిస్తే పరిస్థితి ఏంటి అని ప్రజలు అసహనం వక్తం చేస్తున్నారు.ఇసుక ట్రాక్టర్లు డ్రైవర్స్ ఓవర్ స్పీడ్ నడపడం వల్ల వాహనదారులు ఎక్కడ ప్రమాదం సంభవించుత దేమోనని ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు.



## జడ్చర్ల-కోదాడ ప్రధాన రహదారిపై చెత్తకుప్పలు పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు

కొండమల్లేపల్లి ఫిబ్రవరి 27 వార్త మిర్రర్ : కొండ మల్లేపల్లి మండల కేంద్రములో చెత్త సమస్య వీడడం లేదు.రోడ్డు పక్కన చెత్త కుప్పలు పేరుకు పోతుండడంతో దుర్వాసన వెదజల్లుతోంది.కోదాడ జడ్చర్ల ప్రధాన రహదారిపై కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ పారిశుద్ధ సిబ్బంది దేవరకొండ వెళ్లే ప్రధాన రహదారిపై చెత్తకుప్పలు వేయటం రోడ్డుకి అడ్డంగా ఉండటం పాటు ప్రయాణం చేసే ప్రయాణికులకు ఆటంకాలు కలిగించడం జరుగుతుంది. ఈ చెత్త కుప్పలు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో దేవరకొండ వెళ్లే రహదారిపై చాలా రోజులుగా దర్శనమిస్తున్న పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు. ఈ చెత్త కుప్పల వల్ల జడ్చర్ల కోదాడ ప్రధాన రహదారిపై ప్రయాణికులకు అక్కడ నివాసం ఉంటున్న తవరాలవారికి దుర్వాసన వెదజల్లుతోంది. ప్రధానంగా రాత్రి సమయంలో ఈ చెత్త కుప్పలు పోసిషన్ ప్రదేశంలో అచేతకుప్పలను శునకాలు అక్కడ వేసిన చెత్తను రోడ్లపై లాక్క రావడం తో పాటు రాజ్యసభలో ప్రయాణించే ద్విచక్ర వాహనాలకు ఇబ్బంది కలగడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా కొండమల్లేపల్లి పారిశుద్ధ అధికారులు వెంటనే స్పందించి అక్కడ చెత్త వేయకుండా అధికారుల చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జాతీయ రహదారి అధికారులు కూడా రోడ్డుకి ఇరువైపులా ఉన్న వాటిపై శ్రద్ధ వహిస్తే ప్రమాదాలను నిలువరించవచ్చు..



## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా వేణుగోపాలస్వామి జాతర నిర్వహణ

వార్తమిర్రర్ మంచాల, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఫిబ్రవరి 27

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ వేణుగోపాలస్వామి జాతర సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. టోర్నమెంట్ కు దాతల సహకారంతో బహుమతులు ప్రకటించడం జరిగింది 1.మొదటి బహుమతి 20,000 యువసేన యూత్ సుంకరి జయంత్ గౌడ్ తండ్రి పాండరీనాథ్ గౌడ్. రెండవ బహుమతి 15,000 శ్రీరామ్ యూత్ వేదిరే వెంకటరమణారెడి. మూడవ బహుమతి 10,000 పాండవసేన గుడ్డిమల్ల చంద్రయ్య నాలుగవ బహుమతి 5000 పాండవసేన మార సురేష్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ 2222 పవన్ కుమార్ ఎన్నుదుల సురేష్ బెస్ట్ బ్యాట్స్మెన్ సపవట్ గణేష్ . బెస్ట్ బౌలర్ ఎండి.అదిల్యూత్ కాంగ్రెస్ ఆర్గనైజర్స్ టీ షర్టులు మదగొని మాసయ్య గౌడ్. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ కావాలి శ్రీనివాస్ ముదిరాజ్,గ్రామ శాఖ అధ్యక్షులు పిఏసిఎస్ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు బుగ్గ రాములు ముదిరాజ్,నూకం సుధాకర్,కంబాలపల్లి బుగ్గరాములు,సాతిరి ఎల్లేశ్ ,బుట్టి కృష్ణ,అంతటి రాజు గౌడ్, జంగయ్య గౌడ్,మార లక్ష్మణ్, వస్పరి కుమార్, తలారి కృష్ణ,జంగయ్య,గి.శ్రీనివాస్,సిహెచ్.శంకర్ ముదిరాజ్, జంగారెడ్డి,గోపాల్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సురేష్, సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ పొలమోని రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు, వివిధ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీలు ఎన్నిక

సంస్థాన్నారాయణపుర్, ఫిబ్రవరి 27(వార్త మిర్రర్ ): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల మల్లారెడ్డి గూడెం లో భారతీయ జనతా పార్టీ 89, 90వ బూత్ కమిటీ సమావేశం జరిగింది .ఈ సమావేశం శక్తి కేంద్రం ఇంచార్జి నందగిరి జగత్ కుమార్ వారి ఆధ్వర్యంలో 89,90వ బూత్ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా బాతరాజు రాజు ,కొండూరు నవీన్ కుమార్ గౌడ్ ని ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా సిద్ధ గొని వెంకటేష్( చక్రి ) పందుల మహేష్,ఉపాధ్యక్షుడిగా కొంపెల్లి వెంకటేష్ ,;ంతరగోని క్రాంతి ,నర్రి లింగస్వామి, అయితరాజు కృష్ణ, కార్యదర్శి పందుల వెంకటేష్ , పందుల శీను,వీరమల్ల నందు, నర్రి లింగస్వామి,నర్రి నవీన్, ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నర్రి నర్సిహ్మా,భూస శ్రీనివాస్, ఎలిజాల శ్రీను,కట్కూరి నరసింహ, రవీందర్ ,శ్రీరాములు, ప్రభాకర్ 89,90వ బూత్ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు కార్యకర్తలు మండల నాయకులు పాల్గొన్నారు.



## అధిక రేంజ్.. తక్కువ ధర.. మార్కెట్లో బెస్ట్ ఎలక్ట్రిక్ స్కూటర్స్ ఇవే

మీరు ఎలక్ట్రిక్ స్కూటర్ కొనుగోలు చేయాలని భావిస్తున్నారా? అధిక రేంజ్, అడ్వాన్స్ డ్ ఫీచర్లు కావాలని కోరుకుంటున్నారా? వాటి ధర కూడా అనువైన బడ్జెట్లోనే ఉండాలని ఆశిస్తున్నారా? అయితే ఈ కథనం మీ కోసమే. దీనిలో కేవలం రూ. 1.50లక్షల లోపు ధర ఉన్న ఎలక్ట్రిక్ స్కూటర్లను మీకు పరిచయం చేస్తున్నాం. ఈ స్కూటర్లు అధిక రేంజ్ ను అందిస్తాయి. సింగిల్ చార్జ్ పై దాదాపు 150కిలోమీటర్ల రేంజ్ ఇస్తాయి. ఈ జాబితాలో ఓలా, ఏథర్ వంటి టాప్ బ్రాండ్లు ఉన్నాయి. ఆ స్కూటర్ల వివరాలు మీ కోసం..





## గుండాల,ఆళ్లపల్లి,కొమరారం మరియు బోడు పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

### ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ని పోలీసు అధికారులు నిత్యం వారికి అందుబాటులో ఉండాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

ఇల్లందు, ఫిబ్రవరి 27,వార్త మిర్రర్

ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఇల్లందు సబ్ డివిజన్లోని ఏజెన్సీ పోలీస్ స్టేషన్లయిన గుండాల,ఆళ్లపల్లి,కొమరారం మరియు బోడు పోలీస్ స్టేషన్లను సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న పోలీసు అధికారులను ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి అట్టి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అధికారులకు సూచించారు.సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.అదేవిధంగా నిషేధిత మావోయిస్టుల కదిలికలపై కూడా ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు.అనంతరం ఆయా పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న అధికారులు మరియు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని తెలియజేశారు.




## దేవరకొండ పట్టణ మున్సిపాలిటీ 2024-25 వార్షిక బడ్జెట్ 51.50 కోట్లు

### దేవరకొండ మున్సిపాలిటీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, కమిషనర్ భాస్కర్ రెడ్డి

దేవరకొండ ఫిబ్రవరి 27 వార్త మిర్రర్ ::దేవరకొండ మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం నాడు పట్టణ మున్సిపాలిటీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ అధ్యక్షతన మున్సిపాలిటీ యొక్క 2024-25 ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా2024-25ఆర్థిక సంవత్సరానికి అంచనా ఆదాయం వ్యయం 51.52కోట్ల రూపాయలతో కౌన్సిల్ సమావేశం ఆమోదించిందని మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ కమీషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి తెలిపారు.రానున్న ఆర్థిక సంవత్సరానికి దేవరకొండ మున్సిపాలిటీలో నేటికి నగదు నిల్వ 83.99లక్షలతో బడ్జెట్ రూపొందించామని తెలిపారు. నాన్ ప్లాన్, నాన్ గ్రాంట్స్, ఇతర గ్రాంట్లు రూ.45.42కోట్లు గ్రాంట్లు ద్వారా వచ్చే ఆదాయం అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆస్తిపన్ను, స్టాంప్ డ్యూటీతో రూ2.37 కోట్లు, పన్నేతర వనరుల ద్వారా రూ2.86కోట్లు, రాగలవని ఆయన తెలిపారు.ఈ కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ, పట్టణ వార్డు సభ్యులు, సభ్యులు పాల్గొని ఈ బడ్జెట్ను ఆమోదించడం జరిగింది.. వారితోపాటు కార్యాలయ సిబ్బంది మేనేజర్ ప్రశాంత్, జూనియర్ అకౌంటెంట్ రాంబాబు, పద్మ, అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ జాఫర్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు..



## తెలుగు ఓరియంటల్ విభాగంలో వేల్పుల శంకర్ కు డాక్టరేట్ ప్రధానం

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త దళిత నాయకులు వేల్పుల శంకర్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఓరియంటల్ తెలుగు విభాగం నుండి డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసింది. డాక్టర్ పదాల జగన్నాథ రావు గారి పర్యవేక్షణలో "తెలంగాణ నవలా సాహిత్యంలో మహిళల జీవన చిత్రణ" అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను డాక్టరేట్ పట్టాను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బి. రాజరత్నం, ప్రొఫెసర్ సి కాసిం, డాక్టర్ సిల్మా నాయక్,డాక్టర్ చంద్రశేఖర్ రావు,డాక్టర్ జగన్నాథ రావు,డాక్టర్ బండారి ప్రేమ కుమార్ మరియు బంధుమిత్రులు అభినందించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వేల్పుల శంకర్ మాట్లాడుతూ నా పరిశోధనకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేసారు.ఉస్మానియా విద్యాల నుండి పిహెచ్డి పూర్తి చేసి డాక్టర్ సాధించడం సంతోషంగా ఉందన్నారు. నేను డాక్టర్ సాధించాలని మా తల్లిదండ్రులు నా స్నేహితులు బంధువులు నా శ్రేయోభిలాషులు తదితరులు కన్న కలలను సహకారం చేసినందుకు గర్వపడుతున్నాను.నా యొక్క పరిశోధనకు సహకరించిన నా పర్యవేక్షకులు పదాల జగన్నాథ రావుకి, తెలుగు ఓరియంటల్ విభాగం డీన్ డాక్టర్ బి రాజారత్నంకి, ప్రొఫెసర్ సి కాసింకి, చైర్మన్ డాక్టర్ సిల్మా నాయక్ కి డాక్టర్ చంద్రశేఖర్రావు,డాక్టర్ బండారి ప్రేమ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.




## పన్ను ఆదా చేసే బెస్ట్ ఎఫ్డీ స్కీమ్స్ ఇవే.. పూర్తి రిస్క్ఫ్రీ

ట్యాక్స్ పేయర్స్ కి ఇది గుడ్ న్యూస్. ముఖ్యంగా పన్ను ఆదా చేసుకోవాలనుకునేవారు ఇది తప్పక చదవాల్సిన కథనం. మార్చి 31 లోపు ఇన్ కమ్ ట్యాక్స్ రిటర్న్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈక్రమంలో చాలా మంది పన్ను ఆదా చేసే పెట్టుబడుల కోసం వెతుకుతున్నారు. మార్కెట్లో అనేక రకాల పథకాలు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిల్లో మీకు సరైన వాటిని ఎంచుకోవడం ముఖ్యం.ట్యాక్స్ పేయర్స్ కి ఇది గుడ్ న్యూస్. ముఖ్యంగా పన్ను ఆదా చేసుకోవాలనుకునేవారు ఇది తప్పక చదవాల్సిన కథనం. మార్చి 31 లోపు ఇన్ కమ్ ట్యాక్స్ రిటర్న్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈక్రమంలో చాలా మంది పన్ను ఆదా చేసే పెట్టుబడుల కోసం వెతుకుతున్నారు. మార్కెట్లో అనేక రకాల పథకాలు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిల్లో మీకు సరైన వాటిని ఎంచుకోవడం ముఖ్యం. మీ రిస్క్ ప్రొఫైల్, ఆర్థిక లక్ష్యాలను బట్టి తెలివిగా ఎంచుకోండి. సాధారణంగా ట్యాక్స్ సేవింగ్స్ పథకాలు అంటే పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్), నేషనల్ పెన్షన్ సిస్టమ్(ఎన్పీఎస్), సుకన్య సమృద్ధి యోజన(ఎస్-ఎస్వై), ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్లలో నెలవారీ ఎస్ఐపీ(ఈఎల్ఎస్ఎస్), ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్(ఈపీఎఫ్), పన్ను ఆదా చేసే ఫిక్స్ డ్ డిపాజిట్లు(ఎఫ్డీలు), లేదా జీవిత బీమా ప్రీమియంలు వంటివి ఇందులో ఉంటాయి. ఈ కథనంలో ఎటువంటి రిస్క్ లేని పన్ను ఆదా చేసే ఫిక్స్డ్ డిపాజిట్లు, ప్రముఖ బ్యాంకుల గురించి అందిస్తున్నాం. ఓ లుక్కేయండి..పన్ను ఆదా చేసే ఎఫ్డీలు..మన దేశంలో అతి పెద్ద బ్యాంకులైన యాక్సిస్, హెచ్డీఎఫ్సీ, ఐసీఐసీఐ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకుల్లో పన్ను ఆదా చేసే ఫిక్స్డ్ డిపాజిట్లను మీకు పరిచయం చేస్తున్నాం. వీటిల్లో రూ. 1కోటి కంటే తక్కువ ఉన్న డిపాజిట్లకు మాత్రమే మాత్రమే రేట్లు మీకు అందిస్తున్నాం.ఇవి కూడా చదవండియాక్సిస్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్లలో ఐదేళ్ల పన్ను ఆదా చేసే ఎఫ్డీలపై వడ్డీ రేటు.. 7% ఐదేళ్లపాటు పెట్టుబడి పెట్టిన రూ. 1.5 లక్షలు మెచ్యూరిటీ సమయానికి రూ.2.12 లక్షలకు పెరుగుతాయి.ఐదు సంవత్సరాల పన్ను ఆదా ఎఫ్డీలపై కెనరా బ్యాంక్ వడ్డీ రేటు 6.7% ఐదేళ్లపాటు పెట్టుబడి పెట్టిన రూ. 1.5 లక్షలు పెట్టుబడి పెడితే రూ.2.09 లక్షలకు పెరుగుతాయి.బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఐదేళ్ల పన్ను ఆదా చేసే ఎఫ్డీలపై వడ్డీ రేటు 6.5% వస్తుంది. ఐదేళ్లపాటు పెట్టుబడి పెట్టిన రూ. 1.5 లక్షల నుంచి రూ.2.07 లక్షలకు పెరుగుతాయి.ఐదు సంవత్సరాల పన్ను ఆదా ఎఫ్డీలపై ఇండియన్ బ్యాంక్ వడ్డీ రేటు 6.25% గా ఉంటుంది. ఐదేళ్లపాటు పెట్టుబడి పెట్టిన రూ. 1.5 లక్షలు మీకు మెచ్యూరిటీ సమయానికి రూ. 2.05 లక్షలకు పెరుగుతాయి.బ్యాంక్ ఆఫ్ ఇండియా ఐదేళ్ల పన్ను ఆదా చేసే ఎఫ్డీలపై వడ్డీ రేటు 6%గా ఉంటుంది. ఐదేళ్లపాటు పెట్టుబడి పెట్టిన రూ. 1.5 లక్షలు రూ.2.02 లక్షలకు పెరుగుతాయి.డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ), ఆర్బీఐ అనుబంధ సంస్థ, రూ. 5 లక్షల వరకు ఫిక్స్డ్ డిపాజిట్లలో పెట్టుబడులకు హామీ ఇస్తుంది.మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..



## పీపీఎఫ్లో పొదుపుతో భవిష్యత్ మలుపు మెచ్యూరయ్యాక షాకింగ్ లాభాలివే

డిపాజిట్లు రూ. 500 తక్కువగా, సంవత్సరానికి రూ. 1.5 లక్షల వరకు స్థిరత్వం, పన్ను ప్రయోజనాలను కోరుకునే పెట్టుబడిదారుల్లో పీపీఎఫ్ అపారమైన ప్రజాదరణను పొందింది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80 సీ కింద పీపీఎఫ్ పన్ను మినహాయింపును అందిస్తుంది. పన్ను రహిత రాబడికి సంబంధించిన ఆకర్షణతో పాటు ఇతర పెట్టుబడి ఎంపికల కంటే ఇది ప్రాధాన్యత ఎంపికగా మారుతుంది.%పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) అనేది దాని ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు, అనేక పన్ను ప్రయోజనాలతో చిన్న పొదుపుదారుల కోసం అత్యంత ఇష్టపడే పెట్టుబడి ఎంపికలలో ఒకటిగా ఉంటుంది. డిపాజిట్లు రూ. 500 తక్కువగా, సంవత్సరానికి రూ. 1.5 లక్షల వరకు స్థిరత్వం, పన్ను ప్రయోజనాలను కోరుకునే పెట్టుబడిదారుల్లో పీపీఎఫ్ అపారమైన ప్రజాదరణను పొందింది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80 సీ కింద పీపీఎఫ్ పన్ను మినహాయింపును అందిస్తుంది. పన్ను రహిత రాబడికి సంబంధించిన ఆకర్షణతో పాటు ఇతర పెట్టుబడి ఎంపికల కంటే ఇది ప్రాధాన్యత ఎంపికగా మారుతుంది. అంతేకాకుండా పీపీఎఫ్ ఆధారంగా రుణం పొందే అవకాశం ఉండడంతో ప్రజలు పీపీఎఫ్లో పెట్టుబడికి ఆసక్తి చూపుతూ ఉంటారు. అయితే పీపీఎఫ్ ఖాతాకు సంబంధించిన 15 సంవత్సరాల లాక్-ఇన్ టర్మ్ ముగిశాక ఏం చేయాలి? నిపుణులు ఇచ్చే సలహా ఏంటో? ఓసారి చూద్దాం.రాబడి ఉపసంహరణ15 సంవత్సరాల పదవీకాలం పూర్తయిన తర్వాత పెట్టుబడిదారులు తమ పీపీఎఫ్ ఖాతాను మూసివేసి మొత్తం కార్పస్ను విత్డ్రా చేసుకోవచ్చు. ఇది పీపీఎఫ్ ఖాతా ఉన్న సంబంధిత బ్యాంక్ బ్రాంచ్ లేదా పోస్టాఫీసులో సక్రమంగా పూరించిన ఫారమ్ సీ(లేదా కొన్ని బ్యాంకులలో ఫారం 2) సమర్పించాల్సి ఉంటుంది. పీపీఎఫ్ ప్రయాణాన్ని ముగించి కార్పస్ లింక్ చేసిన బ్యాంక్ ఖాతాకు జమ అవుతుంది.ఖాతా పొడిగింపుమెచ్యూరిటీ తర్వాత ఇన్వెస్టర్లు తమ పీపీఎఫ్ ఖాతాను ఐదు సంవత్సరాల ఇంక్రిమెంట్లలో నిరవధికంగా తాజా డిపాజిట్లు లేకుండా పొడిగించే అవకాశం ఉంది. అదనపు సహకారాలు ఏవీ ఆమోదించబడనప్పటికీ నిర్దిష్ట షరతులకు లోబడి పాక్షిక ఉపసంహరణలు అనుమతిస్తారు. పెట్టుబడిదారులకు నిష్క్రియాత్మక వృద్ధి మార్గాన్ని అందిస్తూ ఉన్న బ్యాలెన్స్ విస్తరించిన వ్యవధిలో ప్రస్తుత రేటులో వడ్డీని పొందడం కొనసాగిస్తుంది.ఈ ప్రత్యామ్నాయాన్ని ఎంచుకుంటే, ఫారమ్ హెచ్ని పూరించడం ద్వారా సంవత్సరం ముగిసేలోపు ఖాతా కార్యాలయానికి తెలియజేయడం అవసరం. అలా చేయడంలో విఫలమైతే ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ కింద ఎలాంటి వడ్డీ ప్రయోజనాలు లేకుండా తదుపరి డిపాజిట్లు సక్రమంగా జమ చేయరు. తాజా విరాళాలతో కొనసాగుతున్నప్పుడు పెట్టుబడిదారులు ఆర్థిక సంవత్సరానికి ఒక పాక్షిక ఉపసంహరణకు అనుమతి ఉంటుంది. విత్డ్రాయల్ పరిమితులు పొడిగించిన వ్యవధి ప్రారంభంలో క్రెడిట్ బ్యాలెన్స్లో 60 శాతానికి పరిమితం చేశార్ను.పాక్షిక ఉపసంహరణఎంచుకున్న పొడిగింపు ఎంపికపై ఆధారపడి, పెట్టుబడిదారులు పొడిగించిన వ్యవధిలో పాక్షిక ఉపసంహరణలు చేయవచ్చు. తాజా డిపాజిట్లు లేకుండా తమ ఖాతాను పొడిగించే వారికి ఆర్థిక సంవత్సరానికి ఒక ఉపసంహరణకు అనుమతి ఉంటుంది. అయితే తాజా విరాళాలను ఎంచుకునే వారు ప్రతి ఐదేళ్ల బ్లాక్ ఎక్స్టెన్షన్ ప్రారంభంలో క్రెడిట్ బ్యాలెన్స్లో 60 శాతం వరకు విత్డ్రా చేసుకోవచ్చు. పీపీఎఫ్ ఖాతాకు సంబంధించిన పోస్ట్ మెచ్యూరిటీ దశ పెట్టుబడిదారులకు వారి ఆర్థిక లక్ష్యాలుప్రాధాన్యతలకు అనుగుణంగా ఎంపికల స్పెక్ట్రమ్ను అందిస్తుంది. తక్షణ లిక్విడిటీ, నిష్క్రియాత్మక వృద్ధి లేదా నిరంతర సహకారాన్ని ఎంచుకున్నా, ఈ ప్రత్యామ్నాయాలను అర్థం చేసుకోవడం పెట్టుబడిదారులకు వారి ఆర్థిక ఆకాంక్షలకు అనుగుణంగా సమాచార నిర్ణయాలు తీసుకోవడానికి అధికారం ఇస్తుంది. మరిన్ని బిజినెస్ వార్తల కోసం క్లిక్ చేయండి..